**Insaan ka Maashi ....... Aur Uska Islami Hal**
**(Telugu)**

# మానవుని ఆర్థిక సమస్యలు - ఇస్లామీయ పరిష్కారం

మూలం

**మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూది**

అనువాదం

**అబుల్ ఫౌజాన్**

**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డ్)**
సందేశభవనం, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002.



**Ramazan Satkaryala Samaharam**
**Insaan ka Maashi ....... Aur Uska Islami Hal (Telugu)**

**TIP Series No. : 206**

Written by : Maulana Syed Abul A'la Maududi

Translated by : Abul Fouzan

All Rights Reserved with Publishers

First Edition : May 2008

Copies : 2000

**Price : Rs. 15**

ISBN : 81-88241-98-9

Published by : **Telugu Islamic Publications Trust (Regd.)**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 – 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

అనంతకరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# మానవుని ఆర్థిక సమస్య - ఇస్లామీయ పరిష్కారం

నేటి ఆధునిక యుగంలో వివిధ దేశాలు జాతులు ఇంకా చెప్పాలంటే ప్రపంచమంతటా కూడా ఆర్థిక సమస్యలకు ఎంతగా ప్రాధాన్యత ఇవ్వబడు తున్నదంటే, బహుశ ఇంతకు ముందెన్నడూ ఇంత ప్రముఖంగా ప్రాధాన్యత ఇవ్వబడలేదు. " ఇంత ప్రముఖంగా " అనే పదం ఎందుకు ఉపయోగించాల్సి వచ్చిందంటే, మానవ జీవితంలో ఆర్థికానికి గల ప్రాముఖ్యం దృష్ట్యా, ప్రతి కాలంలోను ప్రజలు, జాతులు, దేశాలు దీనికి ప్రాధాన్యత నిస్తూవచ్చాయి. అయితే నేటి కాలంలో ఈ ప్రాధాన్యతను లేక ప్రాముఖ్యతను మరీ అతి శయింపజేసిన, తీవ్రతరం చేసిన విషయం ఏమిటంటే "ఆర్థికం" పేరుతో పెద్ద పెద్ద గ్రంథాలు, గొప్ప గొప్ప పదాల సముదాయం, కళ్ళు మిరిమిట్లు గొలిపే ఆర్థిక సంస్థలు ఇవన్నీ ఒక వైపైతే, జీవితావసర వస్తువుల ఉత్పత్తి, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమస్యలు అత్యంత క్లిష్టంగా మారిపోవడం మరొకవైపు– ఈ కారణాల వల్ల నేడు ఆర్థిక సమస్యలపై వాదోపవాదాలు, జ్ఞానపరమైన పరిశోధనలు, ఎంతగా కంగారు పెడుతున్నయంటే, వాటి ముందు మానవ జీవితపు ఇతర సమస్యలు కనుమరుగై పోతున్నాయి. అయితే విచిత్రమేమిటంటే ఏ ఆర్థిక సమస్యను పరిష్కరించటానికి ఇంతగా గగ్గోలుపడు తున్నారో, ఇంతగా తలమునకలై పోతున్నారో, ఇంతగా అందులో లీనమై పోతున్నారో, ఈ సమస్య పరిష్కరింప బడటానికి బదులు ఇంకా జటిలమై పోతోంది. ముడి విప్పరాని చిక్కు సమస్యగా మారిపోతోంది. ఉదాహరణకు ఒక డాక్టరు రోగిని పరీక్షించి, అతని వ్యాధికి సంబంధించిన ఏ ఆంగ్ల పదమో,



లాటిన్‌పదమో వాడితే, పాపం ఆ అమాయక రోగి దద్దరిల్లిపోతాడు. ఇంతటి అర్థంకాని భయానక రోగం తనకు చుట్టుకుందని, ఏ విధంగానైతే క్రుంగి పోతాడో, అచ్చం అదేరీతిలో సామాన్య ప్రజలు ఈ ఆర్థిక నిపుణులు అర్థంకాని సాంకేతిక పదజాలాన్ని, వాదోపవాదాలను విని, తమ ఆర్థిక సమస్య భయాన కత్వానికి, భీతిల్లి, నిరిశా నిస్పృహలకు లోనవుతున్నారు. కాని సాంకేతిక పరమైన ఈ పదాలు వాదోపవాదాలపై తొడగబడిన గిలాబులను తొలగించి, సాదాసీదాగా, సహజ దృష్టితో చూస్తే, మానవుని ఆర్థిక సమస్య అవలీలగా అర్థమవుతుంది. అంతేకాక ఈ సమస్యను పరిష్కరించటానికి ప్రపంచంలో అవలంబించిన వివిధ పద్ధతుల్లోని మేలైనవాటిని, కీడుకలిగించే వాటిని అత్యంత సరళంగా అర్థం చేసుకోవచ్చు. అంతేకాక ఈ సమస్యను పరిష్కరించ టానికి సహజమైన, స్వాభావికమైన, న్యాయపరమైన పద్ధతి ఏమిటో కను గొనటం కూడా ఏమంత కష్టమైన పనికాదు.

అర్థంకాని వింత పదాల విషవలయం, సాంకేతిక పరమైన చిక్కు ముడుల వల్ల ఈ సమస్య ఎలాగో విషమ సమస్యగా మారనేమారింది, దానికి తోడు, మహోన్నత మానవ జీవిత సమస్యలోని ఒక భాగమైన ఈ ఆర్థిక సమస్యను, దాని సమూహం నుండి అంటే మానవ జీవిత సమస్య నుండి విడదీసి, అదే ఒక ప్రముఖ సమస్య అయినట్లు, శాశ్వత సమస్య అయినట్లు చూడటం ప్రారంభిచారు. ఇంకా దీన్ని అంత వరకే ఆపకుండా, ఆర్థిక సమస్యనే, అసలు పూర్తి మానవ జీవిత సమస్యగా పరిగణించటం మొదలు పెట్టారు. ఈ ధోరణి మొదటి ధోరణి కన్నా కూడా ఇంకా ప్రమాద కరమైనది. ఈ కారణం వల్లనే ఈ ఆర్థిక సమస్య పరిష్కరించలేని విషమ సమస్యగా మారిపోయింది. దీన్ని ఒక సామెత ద్వారా మీకు అర్థమయ్యేటట్లు ప్రయత్నిస్తాను. ఉదాహరణకు కాలేయ నిపుణుడైన ఒక డాక్టరు, కాలేయాన్ని మానవ శరీర సాముహిక వ్యవస్థ నుండి వేరుపరిచి, సర్వ మానవ శరీరంలో కాలేయానికి గల స్థానాన్ని మైమరిచి, ఒక్క కాలేయమే సర్వమానవ శరీరంగా భావించి,

అందులోనే లీనమైపోయి, మిగిలిన అవయవాలను మరిచిపోతే, ఏ పరిణామం సంభవిస్తుందో, మానవ జీవితానికి ఎంతటి ప్రమాదం ఏర్పడుతుందో, మీరూహించవచ్చు. ఈ దృష్టాంతం ఆధారంగానే, సామూహిక మానవ జీవిత సమస్యల నుండి ఆర్థికాన్ని వేరుపరిచి, ఇంకా ఈ ఆర్థికాన్నే సర్వమానవ జీవితంగా భావించి, సర్వమానవ జీవిత సమస్యల్ని ఈ ఒక్క ఆర్థికం ద్వారానే పరిష్కరించటానికి తలపెట్టినప్పుడు ఎంతటి గందరగోళం, అనిశ్చిత, ఎంతటి సంక్షోభం ఎదురవుతుందో మనం చూస్తునే ఉన్నాం.

ఆధునిక యుగానికి సంబంధించిన రుగ్మతల్లో, ఈ ప్రత్యేక నిపుణులు (SPECIALISTS) బాధ కూడా ఒక మహారుగ్మత జీవితం, దాని విభిన్న వ్యవస్థలపై సాముహిక దృష్టి సారించటం కనుమరుగై పోతోంది. దానికి బదులు ఈ ఏకపక్ష నిపుణుల చేతుల్లోపడి మానవ జీవితం ఒక ఆట వస్తువుగా మారింది. ఒకరు భౌతిక శాస్త్ర నిపుణుడై, విశ్వరహస్యాన్నంతటిని కేవలం భౌతిక శాస్త్రం ఆధారంగానే పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకొకని బుర్రలో మానసిక శాస్త్రం తిష్టవేసికూర్చున్నది. అతను తన మానసిక శాస్త్ర ప్రయోగాలు, విశ్లేషణలు, సిద్ధాంతాలను విశ్వసించి, దాని ఆధారంగానే సర్వమానవ జీవితాన్ని సంకనలం చేయదలుస్తాడు. వేరొకని దృష్టి లైంగి కాంశాలపై కేంద్రీకృతమైంది. దాని ఆధారంగా అతను మానవ జీవితమంతా కూడా లైంగికమయమేనని, ఈ లైంగికత్వం (sex) మీదనే ప్రపంచమంతా నడుస్తున్నదని ఘోషిస్తున్నాడు. చివరికి దేవుని భావన కూడా మానవుని బుర్రలో ఈ మార్గం ఎవరయితే ఆర్థికంలో మునిగిపోయారో, వారు మానవునికి నీ జీవిత అసలు సమస్య ఆర్థికమేనని, మిగిలిన సమస్యలన్నీ కూడా ఈ అసలు (మొదలు) శాఖలేనని నమ్మించటానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. కాని వాస్తవం ఏమిటంటే ఈ అన్ని సమస్యలు మానవ జీవితమనే సమూహంలోని భాగాలు మాత్రమే. ఈ అన్ని సమస్యలకు మానవ జీవితంలో ఒక సముచిత స్థానముంది. ఆ స్థానాన్ని అనుసరించే వాటికి ప్రాముఖ్యత ఉంది.



మానవుడు ఒక శరీరం కలిగి ఉన్నాడు. అది భౌతిక నియమాలకు కట్టుబడి ఉంది. కనుక మానవుడు భౌతిక శాస్త్ర అంశం కూడాను. అయితే అతను కేవలం శరీరం మాత్రమే కలిగిలేడు, కనుక భౌతిక శాస్త్ర నిమయాల ద్వారానే అతని జీవిత సమస్యల్ని పరిష్కరించవచ్చు అనటం సమంజసం కాదు. అతను శరీరంతో పాటు జీవం, ఆత్మకూడా కలిగిన వ్యక్తిత్వం. అందుకని అతనిపై జీవిత నియమాలు కూడా వర్తిస్తాయి. ఈ విధంగా చూస్తే మానవుడు జీవశాస్త్ర (BIOLOGY) విషయం కూడాను. అయితే అతను జీవం కలిగి ఉన్న ప్రాణి కనుక జీవ శాస్త్రం (BIOLOGY) లేక జంతుశాస్త్రం (ZOOLOGY) ద్వారా మాత్రమే అతని జీవిత సమస్యల్ని పరిష్కరించవచ్చు అనటానికి కూడా వీల్లేదు. మానవుడు బతకటానికి, మనుగడ సాగించటానికి అతనికి కూడు, గుడ్డ, నీడ కూడా అవసరమే. కనుక ఆర్థికం కూడా అతని జీవితంలో అనివార్యమైన విషయమే. అయితే మనిషి కేవలం తినటం, తొడగటం, ఇల్లు నిర్మించుకొని జీవించే పశువుకాదు. అందుకని కేవలం ఆర్థికం మీదనే అతని జీవిత సౌధాన్ని నిర్మించటం సమంజసంకాదు.

మనిషి తన జాతి ఉనికిని కాపాడుకోవటానికి సంతానోత్పత్తి చేసుకోవ టానికి వివశుడై ఉన్నాడు. అందుకోసమనే అతని వ్యక్తిత్వంలో ఒక ప్రగాఢమైన లైంగిక వాంఛ ఉంటుంది. అందుకని లైంగిక జ్ఞానం కూడా అతని జీవితంలో ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది. అయితే అతను సంతానోత్పత్తి కోసం, తన ఉనికినే సమాప్తం చేసుకొనే ఒక పరికరం కాదు. అతన్ని కేవలం లైంగి కత్వాల దృష్టితో మాత్రమే చూడటానికి వీల్లేదు. మానవునిలో ఒక మనసు, హృదయం అంటు ఉంది. తద్వారా అతనిలో గ్రహణం, తెలివికి సంబంధించిన వివిధ సామర్థ్యాలు, ప్రేరణ, కోరికలకు సంబంధించిన వివిధ శక్తులు కూడా ఉన్నాయి. ఈ విధంగా మానవ జీవితంలో మానసిక శాస్త్రం ఒక మహోన్నత స్థానాన్ని ఆక్రమించి ఉంది. అయితే మనిషి అపాదమస్తకం మానసికత్వంతో మాత్రమే లేదు. అందుకని అతని జీవిత సమస్యను కేవలం మానసికత్వంలోనే

పరిష్కరించవచ్చు అనేది తప్పు పొరపాటు, సాంఘికం అనేది మనిషి వ్యక్తిత్వం లోనే ఉంది. అతను ఇతర అనేక మానవులతో కలిసి ఉండటానికి వివశుడై ఉన్నాడు. అందుకని అతని జీవితంలోని అనేక భాగాలు సాంఘీక శాస్త్రంలో ముడిపడి ఉన్నాయి. అతనొక సాంఘిక జీవి, అయినంత మాత్రాన సాంఘిక శాస్త్ర నిపుణులు మాత్రమే కూర్చుండి, అతని జీవిత సమస్యను పరిష్కరించ వచ్చు అనటం శుద్ధపొరపాటు. మానవుడు ఒక వివేచన, తెలివి గల వ్యక్తిత్వం. అతనిలో గొచరమైన, ముందున్న విషయాలే కాక, అగొచరమైన, సముచిత మైన, యదార్థ విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస, కుతూహలం ఉంది. అతను బుద్ధి, వివేకానికి తృప్తి కలిగించే వాస్తవాలను తెలుసుకొదలు స్తాడు. ఈ విధంగా బుద్ధి, వివేచనా శాస్త్రాలు అతనిలోని ఈ జిజ్ఞాసను, ఈ తత్వాన్ని పూర్తిచేస్తాయి. కాని మనిషి నిలువెల్లా బుద్ధి, వివేకాలతో, యుక్తియుక్తాలతో మాత్రమే నిండి లేడు. కనుక కేవలం విజ్ఞాన విషయాలతో మాత్రమే అతని జీవిత సర్వ సమస్యల్ని పరిష్కరించాలనుకోవటం అర్థరహితం. మానవుడు ఒక నైతిక, అధ్యాత్మిక భావనాలు కలిగి ఉన్న వ్యక్తిత్వం, మంచి చెడులను విశ్లేషించే, యుక్తిపరమైన, గొచర విషయాలు రెండింటికీ అతీతంగా ఉన్న వాస్తవాల వరకు చేరాలనే కోరిక, తపన అతనిలో ఉంది. ఈ విధంగా నైతికతలు, అధ్యాత్మికతలు అతనిలోని ఈ కోరికను తీరుస్తాయి. అయినపటికీ కేవలం అధ్యాత్మికతలు మూర్తీభవించిన వ్యక్తిత్వం కూడా కాదు. అందుకని కేవలం నైతికతలు, అధ్యాత్మికతలతో మాత్రమే అతని పూర్తి జీవిత వ్యవస్థను రూపొందించటం సాధ్యం కాదు. నిజానికి మానవుడు ఏక కాలంలో పై వ్యక్తిత్వాలు, స్థితులను కలిగి ఉన్న ఒక ప్రాణి వీటన్నింటితో పాటుగా, అతను తన పూర్తి వ్యక్తిత్వంతో, తన జీవితంలోని అన్నిరంగాలతో సహా, ఈ మహోన్నత విశ్వ వ్యవస్థలోని ఒక అనివార్యమైన అంశం కూడాను. ఈ విశ్వవ్యవస్థలో, అతని జీవిత నియమానికి గల స్థానమేమిటి? ఈ విశ్వవ్యవస్థలో భాగమై నందున అతనే విధంగా మసలు కోవాలి? అనే విషయం కూడా తప్పకుండా నిర్ధారణకావాలి. అంతేకాక పై



విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటునే తన జీవిత లక్ష్యమేమిటి అనేది నిర్ధారించు కోవటం కూడా అనివార్యమే. అంతేకాక అతను దేని కోసం పాటుపడాలి? అనేది కూడా నిర్ణయించుకోవాలి. ఈ చివరి రెండు ప్రశ్నలు అనగా జీవిత లక్ష్యం, దేనికోసం పాటుపడాలి–అనేది మానవ జీవితపు మౌలిక ప్రశ్నలు. ఈ రెండు ప్రశ్నల సమాధానాలపైనే జీవిత తత్వజ్ఞానం లేక జీవిత తత్వశాస్త్రం రూపొందుతుంది. ఈ జీవిత తత్వశాస్త్రం ఆధారంగానే, మనిషి, ప్రపంచానికి సంబందించిన అన్ని శాస్త్రాలు తమ పరిధికి సంబంధించిన విషయాలను తెలియపరుస్తూపోతాయి, దాదాపు వీటన్నింటి ద్వారా ఒక కార్యాచరణ లేక జీవన వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ వ్యవస్థ మీదనే సర్వమానవ జీవిత కర్మాగారం నడుస్తుంది.

జీవితంలోని ఏదైన సమస్యను మీరు పరిష్కరించదలచినప్పుడు ఆ ప్రత్యేక సమస్యను భూతద్దంతో చూసి, ఆ ఒక్క సమస్యపైనే దృష్టిని కేంద్రీకరించి ఆ ఒక్క ప్రత్యేక సమస్య పట్ల పక్షపాత ధోరణి కలిగి ఉండి, ఆ దృష్టితోనే సర్వజీవితాన్ని చూడటం అన్యాయం. ఇది సరైన పద్ధతి అనిపించుకొదు. ఒక వ్యవస్థలో, ఒక ప్రత్యేక భాగం, ఎంత ప్రాముఖ్యత కలిగి ఉంటుందో, దానికి అదే ప్రాముఖ్యత నిచ్చి, ఆ వ్యవస్థను చక్కదిద్దటం లేక రూపొందించటం సముచిత పద్ధతి. మొత్తం సామూహిక వ్యవస్థలో ఆ ప్రత్యేక భాగానికి గల విలువేమిటి? ప్రాముఖ్యమేమిటి? అనే విషయాన్ని నిర్వుద్ధంగా, నిర్దిష్టంగానే కాదు, నిస్పక్షపాతంగా కూడా తులనం చేయాల్సి ఉంటుంది. అప్పుడుగాని ఆ మొత్తం వ్యవస్థలో ఆ ప్రత్యేక అంశానికి సరియైన విలువ ఇవ్వగలుగుతాం. ఇదే విధంగా జీవిత వ్యవస్థ అనబడే కర్మాగారంలో ఏదైన రంగం లేక భాగం చెడిపొయిందని, దాన్ని సరిచేయాలని తలంపే కనుక ఉంటే, మొత్తం జీవిత వ్యవస్థలో ఆ ప్రత్యేక రంగానికి లేక భాగానికి ఏ స్థానముందో, ఏ ప్రాముఖ్యత ఉందో, దానికంటే స్థానాన్ని, అంతే ప్రాధాన్యతనివ్వాలి. దానికి బదులు ఆ ప్రత్యేక రంగాన్ని సర్వజీవితం అనుకొని, లేక జీవిత వ్యవస్థలోని అసలైన

అంశం అదే అనుకొని, దాన్ని పరిష్కరించాలనుకోవటం అన్యాయం, మహా ఘోరం, అలాగే గనుక మీరుచేస్తే, చెడిపోయిన, ఆ ప్రత్యేక రంగం దారికి రావటం కాదు కదా, సర్వజీవిత వ్యవస్థనే భిన్నా భిన్నం చేసిన వారవుతారు. అందుకని సంస్కరణకు సరియైన పద్ధతి ఏమిటంటే మొత్తం జీవిత వ్యవస్థను, దాని మౌలిక సిద్ధాంతం మొదలుకొని, శాఖోపశాఖలు, వ్రేళ్ళ వరకు, వాటి ప్రత్యేకతల్ని, నిష్పక్షపాత, నిశిత, పరిశోధనాత్మక దృష్టితో చూడాలి. చెడు లేక రుగ్మత ఎక్కడ, ఏ రంగంలో, ఎప్పుడు, ఏ విధంగా, ఏ స్థాయిలో చోటు చేసు కుందో, నిజనిర్ధారణ జరగాలి. అప్పుడే ఆ సమస్యను సరియైన దిశలో పరిష్క రించటం సాధ్యమవుతుంది.

మానవుని ఆర్థిక సమస్యను అర్థం చేసుకోవటంలోను, దాన్ని సరియైన రీతిలో పరిష్కరించటంలోనూ ఎదురయ్యే ఇబ్బంది ఇదే. మానవుని సర్వ జీవితాన్ని కొందరు కేవలం ఆర్థిక దృష్టితోనే చూస్తున్నారు. కొందరైతే దాన్ని ఇంకా అదిగమించి, మానవ జీవిత మంటేనే ఆర్థికం అన్నట్లుగా ప్రాముఖ్యత నిస్తున్నారు. ఇంకొందరైతే మానవ జీవిత మౌలిక వ్యవస్థను, నైతికాలను, సమాజ సంస్కృతులకు సంబంధించిన సర్వ వ్యవస్థల్ని, ఆర్థికం మూలాధారం గానే నిర్మించతలపెట్టారు. అయితే మానవ జీవితంలో ఆర్థికాన్నే మౌలికం, ప్రధమం అని భావిస్తే, నలువైపులా వ్యాపించి ఉన్న పచ్చగడ్డిని ఎలాటి చీకూ చింతా లేకుండా మేస్తూ, ఆనందంగా, అహ్లాదంగా పౌష్టికంతో తిరుగడే పశువుకు, ఒక మానవునికి తేడా ఏముంటుంది? అందుకనే మానవ జీవితంలో నైతిక, అధ్యాత్మిక, విజ్ఞానదాయక, సాంఘిక, మానసిక ఇంకా ఇతర అన్ని రంగాల్లో ఆర్థికమే కనుక ప్రాధాన్యత వహిస్తే, తీవ్ర సంక్షోభం ఏర్పడే ప్రమాదముంది. జీవితంలోని ఈ వివిధ రంగాల్లో ఆర్థికమే కనుక చొరబడితే జరిగే దేమిటో తెలుసా? నైతికలు మానసికలాలసత్వాలుగాను, అధ్యాత్మికలు భౌతికత్వాలుగాను, విజ్ఞానాలు అజ్ఞానాలు గాను మారిపోతాయి. సాంఘిక జీవితంలో కనబడే అన్ని నియమాలు, అన్ని కట్టుబాట్లు కూడా వాస్తవ సాంఘిక



అవసరాలకు బదులు సంకుచితమైన, క్షుద్రమైన వ్యాపార లావాదేవీలు, స్వలాభాపేక్ష వరకు పరిమితమైపోతాయి. ఇక మానవున్ని మానసికంగా కేవలం తన ఆర్థికం, తన లాభం చూసుకునే ఒక సాంఘిక పశువుగా మాత్రమే మార్చి వేసినట్లవుతుంది. మానవత్వంపై ఇంతకు మించిన ఘోరం, దౌర్జన్యం ఇంకేముంటుంది?

## అసలైన ఆర్థిక సమస్య

భాషాపరమైన, సాంకేతిక పరమైన చిక్కు సమస్యల నుండి దీన్ని విడదీసి, సాదాసీదాగా, సహజ దృష్టితో చూస్తే, మానవ ఆర్థిక సమస్య అవలీలగా అర్థమవుతుంది. సాంఘిక పురోగతిని ఆపకుండా, మానవులందరికీ వారి జీవితావసరాలను ఆటంకం లేకుండా ఎలా సరఫరా చేయాలి? ఒక సోసైటీలో ప్రతి మనిషికీ, అతని యోగ్యత, సామర్థ్యాన్ని అనుసరించి పురో గమించే, తన వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకొనే, తనలోని యోగ్యతల్ని శిఖరాన్నందుకునే అవకాశాలు నిరాటంకంగా ఎలా కల్పించాలి?

నిన్నమొన్నటి వరకు, లేక గడిచిన సమీప కాలం వరకు మానవుని ఆర్థిక సమస్య పెద్ద చిక్కు సమస్యేమీకాదు. జంతువులు, పశువులు సామాన్యం గాను, సహజంగాను తమ అవసరాలను ఎలాటి ఇబ్బంది లేకుండా అవలీలగా ఎలా సంపాదించుకొనగలిగేవో, మానవులు కూడా తమ భుక్తిని, తమ జీవితావసరాలను అలా నిరాటంకంగా సమకూర్చుకునే వారు దైవం సృష్టించిన ఈ భూమిపై లెక్కలేనన్ని జీవన వనరులు విస్తరించి ఉన్నాయి. ప్రతి జీవికీ అవసరమున్నంత భుక్తి, విస్తారంగా వ్యాపించిఉంది. ప్రతి ప్రాణి, తన భుక్తి కొసం బయలుదేరుతుంది. దైవప్రసాదిత జీవన వనరుల నుండి విలువ కవసరమున్నంత భుక్తిని, సంపాదించగలుగుతుంది. దానికి ఎలాటి విలువ చెల్లించ వలసిన అవసరం లేదు. దాని భుక్తి వేరొక సృష్టి ఆధీనంలో కూడా లేదు. మానవుల పరిస్థితి కూడా దాదాపు ఇలాగే ఉండేది. అవసరం

ఏర్పడినప్పుడు బయలుదేరేవాడు, ప్రకృతి వనరులు నుండి, అవి ఫలాల రూపంలోనున్న, వేటరూపంలో లభించిన పశువుల మాంసాన్ని, లేక భూమిపై లభించిన ఇతర తినే వస్తువులతో తన కడుపు నింపుకొనేవాడు. ప్రకృతి పరంగా లభించే సాధనాల నుండి తన శరీరాన్ని కప్పుకొనేవాడు, భూమిపై తనకు నచ్చిన చోట, తలదాచుకొవటానికి, నివాసముండటానికి ఒక గూడును నిర్మించుకునేవాడు. అయితే మానవుడు సదా ఇదే స్థితిలో ఉండాలని దైవం అతన్ని సృష్టించలేదు. మనిషి ఒంటరిగా జీవితాన్ని విడిచి, సాంఘిక, సామూహిక జీవితం గడపాలనే ఆకాంక్షను, కోరికను దైవం అతని నైజంలోనే ఉంచాడు. అంతేకాక ప్రకృతి పరంగాను, సహజంగాను లభించే భుక్తి వనరులే కాక తన స్వశక్తితో, తన సృజనాత్మక శక్తితో ఇతర భుక్తి మార్గాలను వెదికే జిజ్ఞాస, జ్ఞానాల్ని కూడా దైవం అతని వ్యక్తిత్వంలోనే ఉంచాడు. తనిప్పుడున్న పరిస్థితి కన్నా మేలైన పరిస్థితిని కనుగొనటం కూడా అతనిలోని దైవ ప్రసాదిత గుణమే స్త్రీ పురుషునిలో శాశ్వితంగా కలిసి ఉండాలనే ప్రగాఢ వాంఛ, మానవ శిశువు ఒక దీర్ఘకాలం వరకు తల్లి దండ్రులపై ఆధారపడి ఉండటం, తన సంతానం పట్ల మానవునికి గల అపారప్రేమ, రక్త సంబంధాల్లో గల అసామాన్యమైన ఆకర్షణ, ఇవన్నీ కలిసి మానవున్ని ఒక సంఘ జీవిగా బతకటానికి ప్రేరేపించే గుణాన్ని దైవమే మానవనైజంలో సృజించాడు. మానవునిలో దైవం ఉంచిన ఈ సృజనాత్మక శక్తి ఆధారంగానే అతను సహజంగా లభించే కందమూలాలను, ఫలాలను, వేట జంతుమాంసంలోనే సరిపెట్టుకొలేకపొయాడు. తన స్వశక్తితో వ్యవసాయాన్ని చేపట్టి, రకరకాల పంటల్ని పండించసాగాడు. సహజ వనరుల నుండి లభించే ఆచ్ఛాదనాన్ని కాదని, తన సృజనాత్మక శక్తితో తన కోసం దుస్తుల్ని తయారు చేసుకోనారంభించాడు. బొరియల్లోను, కొండగుహల్లోను కాక, తన కోసం తన స్వశక్తితో నివాస గృహాలను ఏర్పరుచుకోసాగాడు. ఇంకా తన అవసరాలు తీర్చుకోటానికి రకరకాల పని ముట్లను రూపొందించుకున్నారు. ఈ జ్ఞానపరమైన, సృజనాత్మక



శక్తిని కూడా దైవమే అతని నైజంలో నింపాడు. దీని పర్యవసానంగాను, క్రమక్రమంగాను మానవుడు సంస్కారవంతునిగా మారసాగాడు. అందుకని మానవుడు ఒక సంస్కారవంతునిగా మారినందుకు అతనేంతప్పుచేయలేదు. దానికి బదులు ఇది అతని నైజంలోనే దాగి ఉన్న గుణానికి ప్రతి ఫలం, దైవ ఆకాంక్ష కూడా ఇదే.

## సంస్కృతి పుట్టుకతో కొన్ని విషయాలు అనివార్యమయ్యాయి

మొదటిది మానవుని అవసరాలు పెరిగి పొయాయి. ప్రతి మనిషి తన అన్ని అవసరాలను తానొక్కడే సమకూర్చుకోలేదు. ఫలితంగా ఇతరుల కొన్ని అవసరాలు తాను తీరుస్తూ, తన కొన్ని అవసరాల కోసం ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.

రెండవది జీవితావసరాల మార్పు (Exchange)చేసుకొనే అవసరం ఏర్పడింది. క్రమక్రమంగా వస్తు మార్పిడి (Medium of Exchange) వ్యవస్థ, ఉనికిలోకి వచ్చింది.

మూడవది జీవితావసర వస్తువుల్ని తయారు చేసే పనిముట్లు, వస్తువుల్ని ఒక చోటి నుండి వేరొక చోటికి తరలించే ప్రయాణ సౌకర్యాలు, పెరగనారంభించాయి. అంతేకాక ఏ కొత్త వస్తువులైతే ఆవిష్కరించబడ్డాయో, వాటిన్నింటితో అందరూ లాభపడే అవకాశలేర్పడ్డాయి.

నాలుగవది ఏ వస్తువులనైతే ఖుద్దుగా తన స్వశక్తితో సంపాదించుకున్న వస్తువులు, తాను దేనితోనైతే పని చేస్తాడో ఆ పనిముట్లు, తాను నిర్మించుకున్న ఇల్లు, తాను వృత్తిపరంగా పనిచేసే ప్రదేశం, ఇవన్నీ కూడా తన అధీనంలోనే ఉంటాయి. ఇవి తన తర్వాత అత్యంత సమీపస్తులైన తన బంధువులకు చేరుతాయనే నమ్మకం మనిషికి కలగాల్సిన అవసరం ఏర్పడింది.

ఈ నేపథ్యంలోనే రకరకాల వృత్తులు ఏర్పడటం, క్రయ విక్రయాలు, వస్తువిలువ నిర్ణయం, వస్తువుల విలువ కట్టే సాధనంగా వస్తు మారక ద్రవ్యం (రూపాయి) (Currency) ఉనికిలోకి రావటం, అంతర్జాతీయంగా క్రయ విక్రయాలు, ఎగుమతి దిగుమతులు ఇవన్నీ కూడా సహజమైనవే. దైవాభీష్టానికి అనుసరించి వచ్చిన మార్పులే. ఇందులో ఏదీ తప్పు, పాపంగా పరిగణింప బడేది కాదు. సిగ్గు పడటానికి ఇవేమీ నేరాలుకావు. అంతేకాక సంస్కృతి పురోగమించటంతో పాటే ఈ క్రింది విషయాలు కూడా అనివార్యమే అయ్యాయి.

1. మానవుల్లోని యోగ్యలూ, సామర్థ్యాల్లో స్వాభావిక, దైవప్రసాదిత హెచ్చు, తగ్గుల కారణంగా కొందరు మానవులు తమ అవసరాల కన్నా అధికంగా సంపాదించగలిగారు. మరి కొందరు తమ సహజ అవసరాల కన్నా తక్కువ పొందగలిగారు.

2. వారసత్వ కారణంగా కూడా కొందరికి తమ జీవితం ప్రారంభించ టానికి మంచి వనరులు, అవకాశాలు లభించాయి. కొందరు తక్కువ వనరులతో జీవనం ప్రారంభించారు. ఇంకొందరు ఎలాటి వనరులు లేకుండా ఉట్టిచేతులతో జీవిత రంగంలో ప్రవేశించారు.

3. ప్రకృతి సహజమైన కారణాలతోనే, మానవ సమాజంలోను, ఆర్థిక సంపాదన కార్యక్రమంలోను, లేక జీవితావసరాలు ఇచ్చిపుచ్చుకోవటంలోను, పాలు పంచుకోలేని కొంతమంది వ్యక్తులు బయల్పడ్డారు. ఉదాహరణకు పిల్లలు, వృద్ధులు, రోగులు, వికలాంగులు మొదలైనవారు.

4. కొందరు సేవలు స్వీకరించేవారు, మరికొందరు సేవలు అందించే వారు కూడా బయల్పడ్డారు. ఈ విధంగా పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవ సాయమే కాక, స్వతంత్రంగానే ఉద్యోగం, వేతనాల పరిస్థితి ఏర్పడింది.

ఇవన్నీ కూడా స్వతహాగా మానవ నాగరికత పురోగమనం సహజ స్వాభావిక పరిణామాలే. ఈ పరిస్థితులు ఉత్పన్నం కావటం కూడా అసహజ మైనదీ, పాపభూయిష్టమైనదేమీ కాదు. ఈ పరిస్థితుల్ని రూపుమాపటానికి



కంకణం కట్టుకోవాల్సిన అవసరంలేదు. సభ్యతా సంస్కృతుల పురోగమనం వల్ల ఏ చెడులైతే చోటుచేసుకున్నాయో, వాటి మూలాన్ని అసలును కనుగొనలేక అనేకులు దద్దరిల్లి పోతున్నారు. ఫలితంగా కొందరు వ్యక్తిగత ఆస్తిని, మరి కొందరు పరిశ్రమల్ని, కొంతమంది కరెన్సీని, ఇంకొందరు మానవుల స్వాభావిక సమానత్వాన్ని, మరికొందరైతే అసలు సంస్కృతి నాగరికతల్నే తూలనాడు తున్నారు. కాని వాస్తవంలో ఇది నిజమైన దొగనిర్ధారణా కాదు, సరియైన పరిష్కారమూ కాదు. మానవుల స్వభావాన్ని, యోగ్యతల్ని అనుసరించి ఏ నాగరికత అయితే పురోగమిస్తుందో, ఈ పురో గమనంలో స్వాభావికంగానే ఏ పరిస్థితులైతే ఏర్పడతాయో, వాటిని నివారించే ప్రతి ప్రయత్నం అవివేకమే అవుతుంది. దీని ఫలితంగా సంస్కరణ, సాఫల్యానికి బదులు వినాశనానికే అధిక అవకాశాలుంటాయి. నాగరికత పురోగమనాన్ని ఎలా ఆపటం, లేక స్వాభావికంగా బయప్పడే దాని పర్యవసానాలను ఎలా మార్చటం అనేది వాస్తవంలో మానవుని అసలు ఆర్థిక సమస్యకానేకాదు, దానికి బదులు నాగరికత పురోగమనాన్ని దాని స్వాభావిక రీతిలో ఎదగనిస్తూ, సామూహిక దౌర్జన్యాన్ని, అన్యాయాన్ని ఎలా అరికట్టటం అనేది అసలు సమస్య. ప్రతి జీవికి దాని భుక్తి లభించాలనే ప్రకృతి ఆకాంక్షను ఏ విధంగా నెరవేర్చాలి? అనేక మానవుల శక్తిసామర్థ్యాలు, యోగ్యతలు కేవలం వనరుల లేని వల్ల ఎలా నష్టపోతున్నారు. ఆ కారణాలను, ఆ ఆటంకాలను ఎలా దూరపర్చాలి? అనేది ఆలోచించాల్సిన విషయాలు.

## ఆర్థిక నియమాల చెడుకు కారణం

ఈ చెడుకు అసలు కారణాలేమిటో, ఈ చెడు స్వభావం, పరిస్థితి ఏమిటో తెలుసుకోవటం అత్యంతావశ్యకం.

స్వప్రయోజనం లేక స్వార్థం తన హద్దుల్ని అతిక్రమించటమే జీవన వ్యవస్థ చెడిపోవటానికి మూలకారణం. దీంతో పాటే ఇతర అనైతికాలు,

లోపభూయిష్టమైన రాజకీయ వ్యవస్థ సహాయంతో ఇది పెరుగుతూ వ్యాపిస్తోంది. చివరికిది మొత్తం ఆర్థిక వ్యవస్థనే చిన్నా భిన్నం చేసి, జీవిత వేరే రంగాల్ని సైతం, విషపూరితం చేసేస్తుంది. ఇంతకు ముందే నేను చెప్పినట్లు, వ్యక్తిగత ఆస్తి మరియు కొందరు వ్యక్తులు ఇతర వ్యక్తులతో ఆర్థికంగా మంచి స్థితిలో ఉండటం ఈ రెండూ కూడా స్వాభావికమైనవే, ప్రకృతి ఆకాంక్ష మేరకే. అందుకని స్వతహాగా అందులో ఎలాంటి చెడూలేదు. అయితే మానవునిలోని అన్ని నైతిక విలువల్ని సమతుల్యంగా పని చేసే అవకాశమే కనుక కల్పించి ఉంటే, ఇంకా బాహ్యంగా కూడా శక్తి సామర్థ్యాలు, అధికార దర్పంతో న్యాయాన్ని పరిరక్షించే ఒక రాజకీయ వ్యవస్థ ఉనికిలో ఉండి ఉంటే, ఈ రెండు విషయలు ఉన్నప్పటికీ ఎలాంటి చెడూ చోటు చెసుకోలేకపొయేది. కాని ఎవరైతే స్వాభావిక కారణాల వల్ల మంచి ఆర్థిక స్థితిలో ఉండి ఉన్నారో, వారు మితిమిరిన స్వార్థం సంకుచితం, దుర్వర్తనం, పిసనారితనం అత్యాశ, అవినీతి, ఇంకా మానసిక లోలత్వంలో మునిగిపోయారు. ఇక్కడి నుండే చెడు వ్యాపించనారంభించింది. షైతాను వారికి గురువయ్యాడు. మీ నిజ అవసరాలకు మించి ఏ జీవన వనరులు, సాధనాలైతే మా వద్ద ఉన్నాయే, వేటినైతే మీరు యజమానులో, అవి మీ స్వంతం అని బోధించాడు. వాటిని వినియోగించే, వాడుకునే, రెండే రెండు పద్ధతులున్నాయి. ఒకటి వీటి ద్వారా ఇష్టం వచ్చిన సౌఖ్యాల్ని అనుభవించండి, షికార్లు కొట్టండి, బాగా తినండి, తాగండి, భోగలాల సత్వాల్లో మునిగి తేలండి. మిమ్మల్ని ప్రశ్నించే వాడెవడూలేడు. ఎందుకంటే ఇది మీ స్వంతం. ఇక రెండవ పద్ధతి వీటి ఆధారంగా ఇంకా ఇతర జీవనాధారాల పైన వనరులపైన పట్టు సాధించండి, ఇంకా సంపాదించండి. లక్షాధికారులు, కోటీశ్వరులు కండి. ఇంకా సాధ్యమైతే ఈ సంపద ద్వారానే ఇతర నిరుపేద మానవుల దేవుళ్ళై కూర్చుండండి. ఈ విధంగా షైతాన్ బాగా నూరిపోశాడు.

షైతాన్ యొక్క ఈ ప్రేరణ వల్ల బయల్పడిన మొదటి ఫలితం ఏమిటంటే తమ అవసరాలకు మించి పొందగలిగిన ధనికులు, సహజ వనరుల



నుండి తమ వంతు భాగాన్ని పొందలేని సమాజంలోని పేదవారి హక్కును గుర్తించటానికి నిరాకరించారు. తాము అధికంగా పొందిన ఈ ధనాన్ని తమ శక్తిసామర్థ్యాల ఫలితం, తమ యోగ్యతల ప్రతిఫలంగానే భావించారు తప్ప అందులో ఇతర పేదల, హక్కుకూడా ఉందని అంగీకరించలేకపోయారు. వారి హీనస్థితిని, పస్తులుండటాన్ని కూడా వారు సమంజసంగానే భావించారు. వారి ఈ సంకుచిత కర్కష స్వభావం వల్ల సమాజంలో ఒక చెప్పుకోదగ్గ వర్గం నేరస్థులుగా మారుతున్నారని, అజ్ఞానం మరియు అనైతిక రూపంలో దొర్లిపోతున్నారని, శారీరకంగా బలహీనులు, రొగగ్రిస్తులవుతున్నారని, ఈ కారణం వల్ల వారి శారీరక శక్తులు వికసించలేక, కృషించి, మానవ సభ్యతా సంస్కృతుల వికాసంలో తమ వంతు పాత్రను పొషించలేక పొతున్నాయని, ఫలితంగా ఏ సమాజంలోనైతే తాముకూడా ఒక భాగమో, ఆ సమజానికే పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని వారు గుర్తించలేకపొయారు. ఈ ధనిక వర్గం అంతటితోనే ఊరుకోలేదు. తమ నిజ అవసరాలకు మించి, లెక్కించనలవిగాని అనేకానేక అవసరాలను పెంచుకున్నారు. ఏ పేద మానవుల యోగ్యతలు శక్తి సామర్థ్యాలు, సంస్కృతి, సమాజ పురోగమనానికి, వికాసానికి తోడ్పడగలగేదో, వారి ఈ శక్తుల్ని, యోగ్యతల్ని ఈ ధనికులు తమ పోకిరి కోరికలు, స్వకల్పిత అవసరాల కోసం వాడుకోసాగారు. వ్యభిచరించటం వారి అవసరంగా మారింది. దాని కోసం వ్యభిచారుణాల్ని బ్రోకర్తును సమకూర్చుకున్నారు. గానం, పాట కచేరీలు వారి అవసరంగా మారింది. దాని కోసం గాయకుల, వాయిద్య గాళ్ళ ఒక సైన్యాన్నే తయారు చేసుకున్నారు. ఇదేగాక వారికి రకరకాలు కాలక్షేపాలు, వినోదాలు అవసరమయ్యాయి. దాని కోసం హాస్యగాళ్ళు, నటులు, నటీమణులు, భట్రాజులు, కథకులు, చిత్రకారులు,ఇలా రకరకాల అనవసర వృత్తి వాళ్ళ అవసరం ఏర్పడింది. వారి కోసం వేట కూడా ఒక అవసరంగా మారింది. మానవుల్ని ఒక మంచి పనికి ఉపయోగించే, బదులు, అడవుల్లో జంతువుల్ని తమరే పని అప్పగించటం జరిగింది. వారికి ఆనందం,

మత్తుభోగాలు కూడా అవసరంగా మారాయి. అనేక మందిని సారా, కోకీన్, నల్లమందు, గంజాయిలాంటి మాదక ద్రవ్యాలను సమకూర్చటానికి నియ మించారు. క్లుప్తంగా చెప్పాలంటే దుష్ట షైతాన్ సోదరులైన వీరు సమాజంలోని ఒక పెద్ద వర్గాన్ని నైతిక, ఆధ్యాత్మిక శారీరక రుగ్మాతల్లో కూరుకుపోవటానికి వివశుల్ని చేయటమొక్కటేకాదు, సమాజశ్రేయానికి, అభివృద్ధికి, వికాసానికి తోడ్పడే అవకాశాలనుండి దూరంచేసి, నీచమైన, హేయమైన, జుగుప్సాకరమైన పనుల్లో నియమించారు. తద్వారా మానవ సభ్యతా సంస్కృతులు సరియైన దిశలో పురోగమించి, వికసించుటకు బదులు, మానవ సమాజాల్ని పెడమార్గం. వినాశం వైపుకు మరలించారు. ఇంతటితోనే వారు ఊరుకోలేదు. ఈ మానవ వనరుల్ని (HUMAN CAPITAL) ఈ విధంగా నాశనం చేయటంతో పాటే, భౌతిక సంపదను కూడా దుబారా చేస్తూ, చెడు మార్గాల్లో వెచ్చించారు. వీరికి మహల్లు, భవంతులు, ఉద్యానవనాలు, వినోద, విహార స్థలాలు, క్రీడా స్థలాలు, నృత్య గృహాలు అవసరాలు ఏర్పడ్డాయి. చివరికి చచ్చిన తరువాత పాతిపెట్ట బడటానికి కూడా ఈ దౌర్భాగ్యులకు ఎకరాల కొద్ది భూమి, మహోన్నతమైన కట్టడాలు అవసరమయ్యాయి. ఈ విధంగా అమూల్యమైన భూమి, నిర్మాణ సామగ్రి, మానవ శ్రమ– వీటి ద్వారానైతే అనేకమంది పేదలకు తలదాచుకునే గృహవసతి ఏర్పడేదో– ఒక్కొక్క విలాసవంతుని నివాసం కోసం, సమాధి కోసం వెచ్చించటం జరిగింది. వీరికి విలువైన ఆభరణాలు, సున్నితమైన పట్టు వస్త్రాలు, అత్యంత విలువైన వాడుక వస్తువులు, అలంకరణకు సంబంధించిన ఖరీదైన వస్తువులు, ఆడంబరమైన సవారీలు, ఇంకా ఎన్ని విలాసవంతమైన అవసరాలో ఆ దేవుడెరుగు! చివరికి వీరి ద్వారాలు సైతం ఖరీదైన తెరచాపలు లేకుంటే నగ్నమనిపించేవి. వీరి ఇంటి గోళలు కూడా వందలు, వేల విలువగల పేంటింగులు లేకుండా ఉండగలగేవి కావు. వీరి ఇంటి గదుల నేల కూడా వేల విలువ గలగిన తివాసీలు తొడగందే ఊరుకుండేది కాదు. వారి కుక్కలు కూడా పట్టుబట్టల దిండ్లు, బంగారు మెడపట్టీలు లేకండా ఉండగలగేవి కావు. ధన



సంపద, వస్తు సముదాయం వేలాది మంది వినియోగింప గలగే అమూల్య నిధి ఈ ఒక్కొక్క విలాసవంతుని, కాముకుని భోగలాలసత్వాల కోసం కేటాయించటం జరుగుతున్నది.

ఇది షైతాన్ మొదటి ప్రబోధం వల్ల బయల్పడిన ఒక భాగపు సన్నివేశం మాత్రమే. ఇక రెండవ ఆదేశం వల్ల బయల్పడిన ఫలితం ఇంతకన్నా ఘోరంగా ఉంది. తన అవసరానికి మించిన జీవన వనరులు ఎవరైన ఒక మనిషి అధీనంలోకి వస్తే, దాన్ని పోగుచేస్తూపోవాలని, దాన్నే ఇంకా అధిక జీవన వనరులను పొందటానికి వినియోగించాలనే నియమం షైతాన్ ప్రతిపాదించిన రెండవ సూత్రం. మొట్టమొదటగా ఈ సూత్రం నియమమే తప్పు. మానవుల వాస్తవ అవసరాలను తీర్చడానికే దైవం ఈ భువిపై వనరులను ఏర్పాటు చేశాడని తెలిసిన విషయమే. మీ వద్ద మీ అవసరాలకు మించి సాధన సంపత్తి వచ్చిందంటే, అది ఇతరులకు చేరవలసిన భాగమే. దాన్ని ఎలాదాచేసు కుంటావు? పరిసరాలను పలికించి చూడండి. జీవన వనరుల నుంచి తనవంతు భాగం పొందే వారెవరున్నారు? లేక వారు పొందలేక పోయారు? లేదా వారు తమ నిజ అవసరాలకు తక్కువ పొందాలా? అంటే మీ వద్దకు చేరిన ఈ అధిక భాగం వారికి చెందినదే అని గ్రహించండి. వారు పొందలేక పోయారు. కనుక మీరు దాన్ని వారికి ఇచ్చేయండి. ఈ మంచి పని చేయకుండా, అధికంగా మీ వద్దకు వచ్చిన ఈ సంపదను, ఇంకా అధిక జీవిత వనరులను కూడబెట్టటంలో వినియోగిస్తే, అది తప్పు చెడుగా పరిగణింప బడుతుంది. ఎందుకంటే అధికంగా లభించిన ఈ సంపదను ఇంకా అధిక సంపదను కూడబెట్టటానికి వినియోగిస్తున్నారంటే అది అవసరానికి మించిన దానికి ఇంకా మించిపోతుంది. ఈ విధంగా ఇంకా సంపాదించాలని కోరుకోవటం వల్ల అది మీ అత్యాశ, ధనపిపాస తప్ప, ఏ శ్రేయాన్ని కలిగి ఉంది? ఆర్థిక సంపాదన కోసం, మీ జీవిత అవసరాలకు సరిపడే సంపాదన కోసం మీ సమయం, శ్రమ, యోగ్యతలు, వినియోగిస్తున్నారంటే అది

సముచితమైనదీ, సమంజసమైనదీ కూడాను. అయితే ఈ వాస్తవ అవసరాలకు మించి, ఇంకా సంపాధించాలని, మీ వద్ద ఇంతకు ముందే అధికంగా ఉన్న వనరుల్ని, అందులో వినియోగిస్తున్నారంటే, అది మీలో ఉన్న ధనపిపాసను, ఆర్థిక పశుత్వాన్ని బట్టబయలు చేస్తుంది. ధనాన్ని ఆర్జించటానికి మీరొక యాంత్రిక పరికరంగా మారిపోయారు. నిజానికి మీ సమయాన్ని, శ్రమను, మానసిక శారీరక శక్తి సామర్థ్యాల్ని వినియోగించటానికి ఆర్థిక సముపార్జన ఒక్కటే కాక వేరే మంచి అవకాశాలున్నాయి. అందుకని బుద్ధిజ్ఞానాల దృష్ట్యాను, స్వాభావికంగా కూడాను షైతాన్ ప్రతిపాదించిన ఈ నియమం, ఈ పద్ధతే తప్పు. అయితే అరిష్టదాయకమైన ఈ నియమంపై, ఆచరణ కోసం ఏర్పరచ బడిన పద్ధతులు ఎంత జుగుప్సాకరంగాను, శపించదగినవిగాను ఉన్నాయి. వాటి ఫలితాలు ఎంత భయానకంగా ఉన్నాయంటే, వాటిని సరిగా అంచనా కూడా వేయలేం.

## ఇతర వనరులను స్వాధినంలోకి తెచ్చుకునే రెండు మార్గాలున్నాయి

ఒకటి ఈ వనరులను, సాధనా సంపత్తిని వడ్డీకి ఇవ్వటం.

రెండవది వీటిని వాణిజ్యం, పరిశ్రమల్లో పెట్టుబడిగా పెట్టటం.

ఈ రెండు పద్ధతులు తమ లక్షణాల్లో ఒకదానితో ఇంకొకటి భిన్నంగా ఉన్నప్పటికీ, ఈ రెండింటి సంయుక్త చర్యవల్ల, సమాజం రెండు తరగతుల్లో విభజించబడుతుంది. తమ అవసరాలకు మించిన ఆర్థిక వనరులు కలిగి, వాటిని ఇంకా ఇతర వనరులను రాబట్టుకొవటానికి వినియోగించే ఒక చిన్న ధనిక వర్గం. రెండవది తమ అవసరాలకు సరిపడ లేక తమ అవసరాల కన్నా తక్కువ లేక అసలే ఆర్థిక వనరులు లేని అతి పెద్ద వర్గం. ఈ రెండు వర్గాల ప్రయోజనాలు పరస్పరం భిన్నంగా ఉండటమేకాదు, ఈ రెండు వర్గాల మధ్య



ఘర్షణ ఏర్పడుతుంది. ఈ విధంగా పరస్పరం ఇచ్చిపుచ్చుకొవటంపై ఆధార పడవలసిన మానవుల ఆర్థిక వ్యవస్థ, అంతం ఎరుగని ఘర్షణలో చిక్కుక పోతుంది.

ఈ ఘర్షణ పెరుగుతూ పొయిన కొద్దీ, ధనిక వర్గం సంఖ్యలో తగ్గుతూ పొయింది, వేరొక వైపు పేద వర్గం సంఖ్యలో పెరుగుతూ పోతుంది. దీనికి కారణం? ఈ వ్యవస్థ లేక ఈ ఘర్షణ లక్షణమే అది. అంటే అత్యధిక ధనం కలిగిన వాడు, తన ధనబలంతో, తక్కువ ధనం కలిగిన వాని వనరుల్ని తన వైపు లాక్కుంటూ పేద వర్గంలో నెట్టేస్తాడు. ఈ విధంగా భూమిపై వ్యాపించి ఉన్న జీవన వనరులు క్రమక్రమంగా తక్కువ సంఖ్యలో ఉన్న ఈ ధనిక వర్గాల గుప్పిట్లోకి వెళ్ళి పొతాయి. ఫలితంగా రోజురొజుకూ అత్యధిక జనాభా పేదలుగా మారిపోతారు. ధనికుల సహాయార్థులు, వారి మొచేతి క్రింది నీరుతాగే వారుగా మిగిలిపొతారు.

ప్రారంభంలోనైతే ఈ ఘర్షణ స్థానికంగా చిన్న స్థాయిలో మొదలవు తుంది. ఆ తరువాత పెరుగుతూ దేశాలూ, జాతుల వరకు వ్యాపించిపోతుంది. చివరికి సర్వ ప్రపంచాన్ని తన అధీనంలోకి తీసుకున్న తరువాత కూడా దాని దాహం చల్లారదు. అవసరాలకు మించి ఎవరి వద్దనైతే ధనం పోగైందో, వారు ఆ మిగులు ధనాన్ని లాభం తెచ్చిపెట్టే పనుల్లో వినియోగిస్తారు. ఒక దేశంలోని ధనికులు ఈ పద్ధతిని అవలంబించి తమ ధనాన్ని నిత్యావసర వస్తువుల తయారీ కోసం కేటాయించినప్పుడు, వారు కొరేదేమిటి? తమ అసలు పెట్టుబడితో సహా లాభం కూడా రావాలి. అయితే ఇది ఎప్పుడు సంభవమవుతుంది? దేశంలో వారు తయారు చేసిన వస్తువులన్నీ ఆ దేశంలోనే అమ్ముడుపొతే వారి మనో వాంఛ ఈడేరుతుంది. కానీ క్రియాపూర్వకంగా అలా జరగదు. వాస్తవంలో అలా జరిగే అవకాశం కూడా లేదు. తమ అవసరాల కన్నా తక్కువ వస్తు సముదాయం కలిగిన వాళ్ళు, తమ ఆర్థిక బలహీనత వల్ల ఆ వస్తువులన్నిటినీ

కొనే స్థోమతను కలిగి ఉండరు. అందుకని అవసర మున్నప్పటికీ, వారి వస్తువుల్ని కొనలేరు. ఇక తమ అవసరాల కన్నా అధిక ధనం కలిగిన వారు తమ కొస్తున్నరాబడి నుంచి కొంత భాగాన్ని మిగిల్చి, లాభం చేకూర్చే పనుల్లో వినియోగిస్తారు. అందుకని వారు తమ వద్దనున్న ధనాన్నంతా కొనుగోలు కోసం వెచ్చించరు. దీని ఫలితంగా ఉత్పత్తి అయిన సరుకుల్లోని కొంత భాగం అమ్మకం కాకుండా మిగులుతుంది. దీని అర్థం? ధనికులు వెచ్చించిన పెట్టుబడి లోని ఒక భాగం, తిరిగి వారి వద్దకు రాకుండా ఆగిపోయింది. ఈ విధంగా వారి ఈ పెట్టుబడి దేశంలోని పరిశ్రమ (INOUSTRY) పై అప్పుగా, భారంగా మిగిలి పోతుంది. ఇదొక సామెత మాత్రమే. ఒక తడువలో పెట్టిన పెట్టుబడిలోని ఒక భాగం ఇలా ఆగిపోతే, ఎందరు ధనికులు, ఎన్ని తడువలు ఇలా పెట్టుబడి పెడ్తూ, పోతున్నారో మీరూహించవచ్చు. వారికి వచ్చిన లాభాన్ని తిరిగి వారు పెట్టుబడిగా పెడ్తునే పోతారు. ఆదేశ పరిశ్రమలపైన, అమ్ముడుపోని వస్తు రూపేణా, ఎంత రుణభారం పెరుగుతూపోతుందో మీరు అంచనా వేసుకోవచ్చు. కాలం గడిచే కొద్దీ ఈ రుణభారం రెండింతలు, నాలుగింతలు, వేయిరెట్లుగా పెరుగుతూ పోతుంది. చివరికి ఆదేశం కూడా ఈ అప్పును, రుణాన్ని తీర్చలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఒక దేశాన్ని దివాళాతనం నుంచి కాపాడాలంటే, ఈ మిగులు సామగ్రిని అమ్మటానికి వేరొక దేశాన్ని వెదకవలసివస్తుంది. అంటే తన దివాళాను తప్పించుకొవటానికి, ఇతరులపై రుద్దటానికి వేరే దేశాలను వెదకవలసి వస్తుంది.

ఈ ఘర్షణ ఒక దేశ సరిహద్దులు దాటి, అంతర్జాతీయ సరిహద్దుల్లో ప్రవేశిస్తుంది. షైతాన్ ప్రతిపాదించిన ఈ ఆర్థిక వ్యవస్థను అవలంబిస్తున్న దేశం ఒక్కటే లేదుగా! దాదాపుగా ప్రపంచదేశాలన్నీ కూడా ఈ పరిస్థితినే ఎదుర్కొంటు న్నాయి. అంటే తాము ఎదుర్కొబోయే దివాళాతనాన్ని, ఇతర దేశాలపై రుద్ద టానికి అవి వివశులై ఉన్నాయి. ఈ విధంగా అంతర్జాతీయ స్థాయిలో పోటీ ఏర్పడుతుంది. దీని ఫలితంగా ఏర్పడే కొన్ని పరిస్థితులు ఇలా ఉంటాయి.



మొదటిది ప్రతి దేశం అంతర్జాతీయ మార్కెట్‌లో తన వస్తువుల్ని అమ్మ టానికి ప్రయత్నిస్తుంది. దీని కోసం తక్కువ ఖర్చుతో ఎక్కువ సామగ్రి ఉత్పత్తి కావాలని ప్రయత్నిస్తుంది. అందుకని కార్మికులకు తక్కువ జీతభత్యాలు ఇవ్వటం జరుగుతుంది. ఈ విధంగా ఈ రకమైన ఆర్థిక లావాదేవీల్లో, సామాన్య ప్రజా నీకం, బహు తక్కువ, తమ అవసరాలు కూడా పూర్తికాని భాగాన్ని మాత్రమే పొందగలుగుతుంది.

రెండవది ప్రతిదేశం తన సరిహద్దుల్లో, తన ప్రభావమున్న ప్రాంతాల్లో ఇతర దేశాల సరుకులపై ఆంక్ష విధిస్తుంది. అంతేకాక తన అధీనంలోని ముడి సరుకుల అన్ని వనరులపై, ఏ ఇతర దేశం వీటితో లాభపడకుండా, గట్టి కాపలా కాస్తుంది. దీని పర్యవసానం యుద్ధరూపంలో బయల్పడుతుంది.

మూడవది ఏ దేశాలైతే ఈ దివాళాతనాన్ని తమ మెడకు చుట్టుకోకుండా ఆపజాలవో, వాటిపై దోపిడీ దారులు విరుచుకుపడతారు తమ దేశాల్లో అమ్మకం కాక మిగిలిన సరుకుల్ని మాత్రమే ఆ దేశాల్లో అమ్మి ఊరుకోరు, తమ వద్ద ఉన్న మిగులు ధనాన్ని, తమ దేశాల్లో పెట్టుబడి పెట్టే అవకాశాలు లేని ధనాన్ని తీసుకొచ్చి ఇతర దేశాల్లో పెట్టుబడిగా పెడ్తారు. మొదటిసారి పెట్టుబడి పెట్టిన దేశాల్లో ఏ పరిస్థితి అయితే ఉత్పన్నమయిందో, చివరికి ఈ దేశాలకు కూడా అదేగతి పడుతుంది. అంటే ఎంత పెట్టుబడి ఆ దేశాల్లో పెడ్తారో, అది మొత్తంగా తిరిగిరాదు. కానీ ఎంతవరకైతే తిరిగి వస్తుందో, దానిలోని అత్యధిక భాగాన్ని తిరిగి లాభం కలిగించే పనుల్లోనే పెట్టుబడిగా వినియోగిస్తారు. ఈ విధంగా పెట్టుబడి రూపంలో ఆదేశాలపై రుణభారం ఎంతగా పెరిగి పోతుం దంటే, ఆదేశాల్ని అమ్మేసినా కూడా ఆ పెట్టుబడి పెట్టిన ధనాన్ని రాబట్టడం కష్టతరమైపోతుంది. ఈ వలయం ఇలాగే చుట్టుకుంటూ పోతుంటే, ఈ పద్మవ్యూహం నుంచి ఎవరూ బయటపడజాలరు. చివరికి ప్రపంచం మొత్తమే దివాళాతీస్తుంది. ఈ దివాళాతనాన్ని రుద్దటానికి, లేక దాన్ని ఇంకొకరి మెడకు చుట్టటానికి ప్రపంచంలోని ఏ భాగమూ మిగలదు. పెట్టుబడి పెట్టటానికి,

మిగులు సరుకుల్ని వినియోగంలోకి తెవటానికి బృహస్పతి, అంగారక, బుధగ్రహాల్లో మార్కెట్లు వెదకవలసి వస్తుంది.

ఈ అంతర్జాతీయ ద్రవ్య ఘర్షణలో బ్యాంకర్లు ఫైనాన్సర్లు, వాణిజ్య పారిశ్రామిక వేత్తలు, కుబేరుల ఒక చిన్న వర్గం ప్రపంచంలోని అన్ని ఆర్థిక వనరులు చిక్కిపోయి, సర్వమానవాళి వీరి ముందు నిస్సహాయంగా వివశయై నిలబడిపోయింది. ఏ ఒక్క వ్యక్తి కూడా తన చేతి కష్టంతోను, తన మేధస్సు యోగ్యతతోను, స్వతంత్రంగా వ్యవహరించి, దైవసృష్టిత భూగోళంపై వ్యాపించి ఉన్న జీవన వనరుల నుండి తన భుక్తిని సంపాదించుకొవటం దాదాపుగా అసాధ్యమైపోయింది. చిన్న చిన్న వ్యాపారులు, చిన్న పారిశ్రామికులు, సన్నకారు రైతులు నేటి ఈ ప్రపంచ వ్యవస్థలో బతకడమే గగనమైపోయింది. ఆర్థిక వ్యవహారాలు నడుపుతున్న ఈ రారాజుల ముందు అందరూ బానిసలుగా, నౌకర్లుగా, కూలీలుగా  పడి ఉండే పరిస్థితి ఏర్పడింది. ఇక ఈ మహారాజులు అత్యల్పజీవన భృతికి బదులుగా వారి శారీరక, మేధాపరమైన సర్వశక్తుల్ని, సర్వ సమయాన్ని లాగేసుకుంటున్నారు. ఫలితంగా సర్వమానవాళి ఒక ఆర్థిక పశువుగా మారిపోయింది. ఈ ఆర్థిక సముపార్జన నుంచి కొంచేంసేపటి కోసమైనా బయటపడి తమనైతిక, అధ్యాత్మిక పురోగమనం కోసం ఆలోచించ వీలు గలిగిన వారు బహు తక్కువ. మనిషి జీవితానికి కడుపు నింపుకోవటమే కాక అంతకన్నా ఉన్నత లక్ష్యం ఏదైనా ఉందా? ఆర్థిక సముపార్జనే కాక, దైవం అతని వ్యక్తిత్వంలో ఉంచిన అంతకన్నా ఉన్నత పవిత్ర లక్ష్యాలు, ఆశయాలు ఇంకేమైనా ఉన్నాయా? అని యోచించే తీరిక కూడా కరువైపోయింది. వాస్తవం ఏమిటంటే షైతాన్ ప్రతిపాదించిన ఈ ఆర్థిక వ్యవస్థ వల్ల, ఆర్థిక సముపార్జన కోసం ఘర్షణ ఎంత కఠినంగా, ఎంత పోటాపోటీగా ఉంటుందంటే, మనిషికి, ఆర్థికం తప్ప, జీవితానికి సంబంధించిన ఇతర రంగాలు, విషయాలు ఇంకే మైనా ఉన్నాయా? అని అలోచించటానికి కూడా వ్యవధిలభించదు. మేం



విశ్లేషించిన ఈ పరిస్థితిని, పాశ్చాత్య దేశాల్లో జీవన భృతి కోసం వెళ్ళిన వాళ్ళ నెవరినైనా అడిగి చూడండి. ఇదెంత వరకు వాస్తవమో మీకే తెలుస్తుంది.

ప్రపంచంలోని నైతిక సిద్ధాంతాలు, రాజకీయ వ్యవస్థలు, శాసనపరమైన నియమాలు కూడా షైతాన్ ప్రతి పాదించిన ఈ ఆర్థిక వ్యవస్థతో ప్రభావిత మవటం మానవుని ఇంకొక దురదృష్టం. తూర్పు నుండి పశ్చిమం వరకు వ్యాపించి ఉన్న నైతిక ప్రబోధకులు పొదుపు గురించే వత్తాసుపలుకుతున్నారు. సంపాధించిందంతా ఖర్చుచేయటం అవివేకంగా ఒక నైతిక దోషంగా పరిగ ణింపబడుతున్నది. ప్రతి మనిషికీ తాను సంపాధించిన దానిలో నుంచి కొంత భాగాన్ని మిగల్చాలని, దాన్ని బ్యాంక్‌లో డిపాజిట్‌గానో, ఇన్సూరెన్స్ పాలసీగానో, లేక కంపెనీల షేర్లుకొనో, వినియోగించాలని నీతిబోధ గరప బడుతున్నది. అంటే ఏ విషయమైతే మానవత్వాన్ని సర్వనాశనం చేస్తున్నదో, అదే నైతిక దృష్టిలో మంచికి ప్రమాణంగా మారిపోయింది. ఇక రాజకీయ శక్తి అయితే మొత్తంగా షైతాన్ ప్రతిపాదించిన వ్యవస్థ అధీనంలోకి వచ్చేసింది. ఈ రాజకీయ శక్తి మానవున్ని ఈ దౌర్జన్యాన్నుంచి కాపాడటానికి బదులు, ఈ అన్యాయానికి సహాయకారిగా మారిపోయింది. నలువైపులా ప్రభుత్వ సింహాసనా లపై ఈ షైతాన్ ఏజెంట్లే ఆసీనులై ఉన్నారు. అంతేకాక ప్రభుత్వ శాసనాలు సైతం ఈ షైతాన్ ప్రతిపాదించిన వ్యవస్థను అనుసరించే రూపొందించబడు తున్నాయి.

ఈ శాసనాలు సమాజ ప్రయోజనాలకు బదులుగా తమ ఆర్థిక లక్ష్యాలను సాధించటానికే వ్యక్తులకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాయి. డబ్బు సంపాదించే పద్ధతుల్లో న్యాయం, అన్యాయం, ఉచితం అనుచితమనే భేదం దాదాపుగా సమసిపోయింది. ఒక వ్యక్తి ఇతరులను మోసగించి, లేక కొల్లగొట్టి, తాను ధనికుడు కావటం ఈ శాసనాల దృష్టిలో నేరంకానేకాదు. సారాయి తయారు చేసి అమ్ముకోండి, వేశ్యవ్యభిచార గృహాలను నడపండి లైంగికాలను ఉద్రేకపరిచే సినిమాలు తీయండి, అశ్లీల దృశ్యాలు, చూపండి, అశ్లీల కథాని

కలు రాయండి, లైంగిక సంబంధాలకు పురిగొల్పే చిత్రాలు, పోస్టర్లు తీయండి, జూదవ్యవహారాలు నడపండి, వడ్డీ వ్యవస్థల్ని నెలకొల్పండి, మత్తును కలిగించే కొత్త పద్ధతుల్ని కనుగొనండి, క్లుప్తంగా చెప్పాలంటే మీకిష్టమున్న దాన్ని చేయండి. చట్టం దీనికి మిమ్మల్ని అనుమతించటమే కాదు, మీ హక్కుల్ని కాపాడ టానికి కూడా బాహాటంగా నిలబడుతుంది. ఈ విధంగా ఒక వ్యక్తి వద్ద ప్రోగైన ధనాన్ని, అతని మరణానంతరం ఒకే చోట స్థిరంగా ఉండాలని కూడా చట్టం కోరుకుంటుంది. దాని కోసం జ్యేష్టపుత్రుడు వారసుడయ్యే పద్ధతిని, (Rule of Primogeniture) ఇంకా ఇలాంటివే ఇతర చట్టాలను, సంయుక్త కుటుంబ పద్ధతి (Joint Family System) మొదలుగా గల చట్టాల ఉద్దేశమేమిటంటే ధనాగారంపై తిష్టవేసి కూర్చున్న ఒక సర్పం సమాప్తమైతే, అది వికేంద్రీకరించ బడకుండా ఇంకొక సర్పాన్ని తెచ్చికూర్చుండ బెట్టాలి. ఒక వేళ వాడు ఎలాటి వారసున్ని విడిచివెళ్ళక పోతే ఇంకెక్కడి నుంచో ఇంకొక వారసున్ని దొరక బట్టాలి. మొత్తానికి ఈ ధనకేంద్రీకరణలో ఎలాటి ఆటంకం ఏర్పడకూడదు.

దైవం సృష్టించిన ఈ భూమిపై ప్రతి మనిషికీ జీవన వసతి ఎలా ఏర్పరచాలి? తన యోగ్యత, సామర్థ్యానుసారం పురోగమించటానికి, తన వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవటానికి అవకాశం లేకుండా చేస్తున్న కారణాలను వివరించారు.

## కమ్యూనిజం ప్రతిపాదించే పరిష్కారం

ఈ సమస్యను పరిష్కరించటానికి కమ్యూనిజం ఒక ప్రతి పాదన చేసింది. అదేమిటంటే ధనోత్పాదన వనరులను వ్యక్తుల ఆధీనం నుంచి తీసేసుకొని, సమాజపరం చేయాలి. ఇంకా జీవితావసర వస్తువుల పంపిణీ వ్యవస్థను కూడా సమాజమే చేపట్టాలి. అంటే వ్యక్తుల ఆస్తులను సమాజపరం చేయడం ద్వారానే ఆర్థిక సమానత్వం, ఆర్థిక న్యాయం నెలకొంటుందనేది సోషలిజం లేక కమ్యూనిజంలోని మూల సూత్రం. బాహ్యంగా చూస్తే ఈ



పరిష్కారం ఎంతో సముచితంగా కనబడుతుంది. కానీ దీని ఆచరణాత్మక పద్ధతులపై మీరు ఎంత గాఢంగా ఆలోచిస్తు పోతారో, దాని రుగ్మతలు తేటతెల్ల మవుతూ పోతాయి. చివరికీ రోగ ఫలితాలకు భయపడి మీరు ఈ చికిత్సను ఎన్నుకున్నారో, ఇది కూడా అంతకన్న భయానక ఫలితాలనే ఇస్తున్నదని మీరంగీకరించక తప్పదు. ఉత్పత్తి వనరులను స్వాధీనం చేసుకోవటం, వాటి రాబడిని ప్రజలకు పంపిణీ చేసే వ్యవస్థను సమాజపరం చేయటం సైద్ధాంతి పరంగానైతే చేయగలిగారు. క్రియాపూర్వకంగా ఈ పని ఒక చిన్న కార్య నిర్వాహక (Executive) ద్వారానే ఎన్నుకోబడుతుందనుకోండి. కానీ ఎప్పుడైతే సర్వ ఆర్థిక వనరులు దీని అధీనంలోకి వస్తాయే, మరియు దాని చేతుల మీదుగానే ఆగత్యపరులకు చేరుతాయో, అప్పుడు మొత్తం సమాజం ఈ చిన్న వర్గం చేతిలో వివశమైపోతుంది. ఈ వర్గాన్ని ఎదురించే ధైర్యం దేశంలో ఏ ఒక్క వ్యక్తిలోనూ ఉండజాలదు. దీన్ని ఎదురించి అధికారాన్నుండి తొలగించే శక్తి సామర్థ్యాలు కలిగిన ఏ ఒక్క సంఘటిత పక్షం లేక పార్టీ ఉనికిలోకి రాజాలదు. ఈ పాలక వర్గానికి, ఏ ఒక్క వ్యక్తిపై అనుమానం వచ్చినా మొత్తం దేశంలో అతనికి నూకలు చెల్లినట్లే ఎందుకంటే సర్వ వనరులపై ఈ చిన్న వర్గమే పట్టుకలిగి ఉంటుంది. ఈ వ్యవస్థ నుంచి నిరాశచెంది స్ట్రైక్ (Strike) చేయ టానికి కార్మికులు ఆలోచించనైనా లేరు. ఈ కార్మిక యజమానితో అసంతృప్తి చెంది, వేరొక కర్మాగార యజమాని వద్దకు పోవటానికి అసలక్కడ వీలేపడదు. ఎందుకంటే మొత్తం దేశంలో ఉన్న యజమాని ఇదొక్కటే! అంతేకాదు ఈ యజమానే ప్రభుత్వాధినేతకూడాను. అతనికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలచనూలేరు, సానుభూతి పొందనూ లేరు. ఈ విధంగా అనేక మంది పెట్టుబడిదారుల్ని మింగి ఒక మహాగొప్ప పెట్టుబడిదారులు, సర్వకార్మిక యజమానుల్ని తుదముట్టించి, ఏకైక మహాకార్మిక యజమాని, అనేక మంది భూస్వాములను స్వాహాచేసి, ఒకే గొప్ప భూస్వామి ఉనికిలోకి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. దీనితోపాటే అతని చేతిలో ప్రభుత్వాధికారం, పోలీసు బలగం, సైన్యం అన్నీ ఉంటాయి.

ఇంతటి నిరంకుశాధికారం పొందిన మనిషి, ఆ అధికారమైకంలో క్రూరుడు, దౌర్జన్యకారుడు కాకుండా ఉండటం మానవ మాత్రునికి సాధ్యం కాదు. ప్రత్యేకించి తనపైన, తనను ప్రశ్నించే, సంజాయిషి అడిగే ఒక దైవం కూడా ఉన్నాడనే విశ్వాసమే లేని పరిస్థితుల్లో మానవుని ఆగడాలకు అంతుండదు. కొంచెం సేపటి కోసం, ఇంతటి నిరంకుశాధికారాలు కలిగిన ఈ చిన్న వర్గం తన హద్దుల్ని అతిక్రమించదనే అనుకుందాం. న్యాయం, సమానత్వాలతోనే పని చేస్తుందనుకుందాం. అయినప్పటికీ కూడా ఇలాంటి వ్యవస్థలో ఒక మనిషిలోని వ్యక్తిత్వ వికాసం కోసం స్వాతంత్రం ఎంతో అవసరం. కొన్ని వనరులు అతని అధీనంలో ఉండటం అనివార్యం. తన ఇష్టానుసారం, వాటిపై పనిచేసి, తనలో గుప్తమై ఉన్న సామర్థ్యాన్ని, యోగ్యతల్ని బయల్పరిచే అవకాశం ఉండాలి. కాని సోషలిస్టు వ్యవస్థలో దీనికి ఎలాంటి అవకాశం లేదు. ఈ వ్యవస్థలో వనరులు వ్యక్తుల అధీనంలో ఉండవు. ప్రభుత్వ (సమాజ) పరమై పోతాయి. ఇక ప్రభుత్వం లేక కార్యనిర్వాహక వర్గం, సమాజ ప్రయోజనాలను తన దృష్టిలో అంచనా వేసుకొని, దాని ప్రకారం వనరులను ఉపయోగిస్తుంది. ఈ కార్యనిర్వాహక వర్గం రూపొందించిన ప్రణాళిక ప్రకారమే వ్యక్తులు పని చేయక తప్పదు. వారు ఏ విధంగా తమను రూపొందిస్తారో, ఏ మూసాలో పోస్తారో, దాని కనుగుణంగా మారటమే ఈ సమాజంలోని వ్యక్తులు చేయగలిగిన పని. సమాజంలోని సర్వప్రజల్ని ఆత్మలేని జీవాలుగా, కొంత మంది అధీనంలోకి ఇవ్వటమే దీనిలోని ప్రత్యేకత. ఫ్యాక్టరీల్లో చర్మం నుంచి పాదరక్షలు, లోహంనుంచి పరికరాలను ఏ విధంగా రూపొందిస్తారో, అదే విధంగా సమాజంలోని సర్వ మానవుల్ని, తమ అభీష్టం, తమ ప్రణాళిక ప్రకారం రూపొందించకోవటానికి కొంతమంది కార్య నిర్వాహకులకు (Executives) పరిపూర్ణ అధికారాలివ్వటమే ఈ వ్యవస్థలోని ప్రత్యేకత.

మానవ సభ్యతా సంస్కృతులకు ఇది తీరని అన్యాయం. ఈ వ్యవస్థ మూలంగా ఒకవేళ జీవితావసరాలు సమంగానూ, న్యాయంగానూ పంపిణీ



జరిగినప్పటికీ కూడా, దీనివల్ల వాటిల్లే నష్టం పూడ్చరానిది. అనేక మంది మానవులు, వివిధ రకాల యోగ్యతలు, సామర్థ్యాలతో జన్మించిన వారికి, తమకు లభించిన యోగ్యతల్ని, సామర్థ్యాల్ని వికసింపజేసుకొని తమవంతు పాత్రను పోషించటానికి తగిన అవకాశాలుండాలి. మానవులంతా కూడా ఒక ప్లానింగ్ ప్రకారం రూపొందించబడే ఇలాంటి వ్యవస్థలో ఇది సాధ్యం కాదు. కొంతమంది మానవుల, వారెంత యోగ్యులు, సత్పురుషులు అయినా సరే, లక్షలాది, కోట్లాది మానవుల్లో జన్మతోనే, పుట్టుకతోనే, స్వాభావికంగా తెచ్చుకున్న యోగ్యతల్ని, సామర్థ్యాల్ని గుర్తించి, వాటి అభిరుచికనుగుణంగా ఆయాశక్తుల్ని ఒక నిర్దేశిత మార్గంలో వికసింపజేయటం అసాధ్యం. వారికా దివ్యజ్ఞానం లేదు. ఉండ జాలదు కూడా. వారు తమకు లభించిన పరిమిత జ్ఞానాన్ని నమ్ముకొని ఆ పని చేశారంటే పప్పులో కాలేసినట్లే. వారి పరిమిత జ్ఞానం ప్రకారం, సమాజ ప్రయోజనం, సమాజ అవసరాలకు సంబంధించిన ఏదైతే అంచనా వారి మస్తిష్కాల్లో ఉందో, దాని ప్రకారమే, దానిని అనుసరించే సమాజంలోని ప్రజలందరినీ ఆ మూసలోనే వేసి తీయాలని కోరుకుంటారు. వారి సాంఘిక సాంస్కృతిక భిన్నత్వం మంటగలిసి, ఒక జీవంలేని సమానత్వంతో మారి పోతుంది. దీని వల్ల సహజమైన సంస్కృతి, నాగరికతలు సమాప్తమై ఒక విధమైన కృత్రిమ, కల్పిత, పురోగమనం ప్రారంభమవుతుంది. ఈ కారణంగా మానవునిలోని సహజ శక్తులు మొద్దుబారిపోతాయి. చివరికి ఒక తీవ్రమైన మానసిక, నైతిక క్షీణత బయల్పడుతుంది. తోటమాలి తనకు తోచిన, తనకిష్ట మైన ఆకారంలో కత్తిరించి, మలచటానికి మానవుడు పూతోటలోని గడ్డి లేక చెట్టు కాదుగా! ప్రతి మనిషి తన ఒక వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటాడు. ఆ వ్యక్తిత్వం తన సహజ రూపంలో పెరుగుతూపోతుంది. అతనితో ఈ స్వాభావిక స్వాతం త్రాన్ని మీరు లాక్కుంటే, మీరనుకున్న విధంగా అతను ఎదగజాలడు, దానికి భిన్నంగా అతను తిరుగబడతాడు లేదా వాడు నశించిపోతాడు.

సోషలిజం ప్రాథమిక పొరపాటు ఏమిటంటే అది ఆర్థిక సమస్యను జీవిత మౌలిక సమస్యగా గుర్తించి, మొత్తం మానవ జీవితాన్ని దాని చుట్టు పరిభ్రమింపజేస్తుంది. జీవితానికి సంబంధించిన ఏ సమస్యనైనా అది పరిశోధనాత్మక దృష్టితో చూడదు. దానికి బదులు అన్ని సమస్యల్ని, అది కరడు గట్టిన, పక్షపాతంతో కూడిన ఆర్థిక దృష్టితోనే చూస్తుంది. ధార్మిక శాస్త్రం, నైతికత, చరిత్ర, సైన్స్, సాంఘిక శాస్త్రాలు, క్లుప్తంగా చెప్పాలంటే, ప్రతిదీ దీని ఆర్థిక దృష్టికోణంతో ప్రేరితం, ప్రభావితమైనవే. ఈ ఏకపక్ష దృష్టికోణం కారణంగానే సర్వజీవిత వ్యవస్థ అసంతులనం పాలైపోతుంది. అందుకనే అసమంజస, అసహజమైన ఈ సోషలిస్టు వ్యవస్థ ఎంతో కాలం నిలువలేక పోయింది. మనిషికి తినటానికి రెండు పూటలా కూడు, వళ్ళు కప్పుకోవటానికి కాస్తంత బట్ట, తలదాచుకోవటానికి ఓ గూడు లభిస్తే లభించి ఉండవచ్చు. కానీ ఈ మాత్రం ప్రయోజనం కోసం ప్రజలు ఎంత మూల్యం చెల్లించ వలసి వచ్చింది? భయంకరమైన రక్తపుటేరుల్లో లక్షలాది జన సంహారం! యావజ్జీవ కారాగార శిక్షలు, దేశ బహిష్కరణలు!! తీవ్రమైన గూఢచార వ్యవస్థలో సన్నిహితుల మధ్యనే లేనిపోని అనుమానం, విద్వేషపు కారు మేఘాలు!!! ప్రజల అంతరంగాలతో మమేకమై ఉన్న దైవిక భావన, నీతి నియమాలు, మత సంప్రదాయాలు సర్వనాశనం!!! కాని కమ్యూనిస్టు నాయకులు ఎంత కఠినంగా ప్రవర్తించినా సోషలిస్టు వ్యవస్థ పతనాన్ని ఆపలేకపోయారు. చివరికి సోషలిస్టు పార్టీ అగ్రనాయకుల్లో ఒకడయిన ఎల్తిసిన్, దేశంలోని సోషలిస్టు వ్యవస్థకు శాశ్వితంగా సమాధి కట్టాడు.

## ఫాసిజం ప్రతిపాదించిన పరిష్కారం

సోషలిస్టు దృష్టికోణం, మానవుని ఆర్థిక సమస్యకు సహజమైన, స్వాభావికమైన పరిష్కారమేమీ కాదు, దానికి బదులు అదొక అసహజమైన, కృత్రిమ పరిష్కారం మాత్రమే. ఇదిగాక ఇంకొక పరిష్కారాన్ని ఫాసిజం, నేషనల్ సోషలిజంలు ప్రతిపాదించాయి. ఇవి అనేదేమంటే జీవిత వనరులను వ్యక్తుల అధీనంలో ఉంటూనే, సామూహిక ప్రయోజనాల దృష్ట్యా, ఈ స్వాధీనాన్ని లేక హక్కును, పటిష్టమైన ప్రభుత్వ ఆజమాయిషిలో ఉంచాలి. కానీ క్రియారూపంలో, దీని ఫలితాలు కూడా సోషలిస్టు వ్యవస్థ బయల్పరిచిన ఫలితాలకు భిన్నంగా ఉండలేవు. సోషలిజం లాగానే ఈ వ్యవస్థ లేక సిద్ధాంతం కూడా వ్యక్తిని, సమాజంలో కనబడకుండా చేసేస్తుంది. మరియు అతని వ్యక్తిత్వాన్ని స్వతంత్రంగా వికసించే పురోగమించే ఏలాంటి అవకాశాన్నివ్వదు. అంతేగాక సోషలిస్టు ప్రభుత్వం ఎంత క్రూరంగా, నిర్కషంగా, కఠినంగా వ్యక్తిగత స్వాధీన హక్కును తన చెప్పు చేతుల్లో ఉంచుకుంటుందో, ఈ ప్రభుత్వం కూడా అలాగే ప్రవర్తిస్తుంది. ఒక పెద్ద దేశంలోని అన్ని పరిశ్రమల్ని తన చెప్పుచేతుల్లో ఉంచుకోవటానికి, తాననుమతించిన ప్రణాళికపైనే అమలు చేసి వివశులు చేయటానికి ప్రచండమైన అధికారదర్పాలు అవసరమవుతాయి. ఏ ప్రభుత్వ ఆధీనంలోనైతే ఇంతటి ప్రచండమైన అధికారదర్పాలు, శక్తిసామర్థ్యాలుంటాయో, ఆదేశంలోని ప్రజలు శక్తిహీనులు గాను, పరిపాలకుల బానిసలు గాను మారటం అనివార్యమే.



## ఇస్లాం ప్రతిపాదించే పరిష్కారం

ఈ సమస్యకు ఇక ఇస్లాం ప్రతిపాదించే పరిష్కారమేమిటో తెలుసుకుందాం. జీవితానికి సంబంధించిన అన్ని సమస్యలో, ఇస్లాం ఒక మౌలికమైన నియమాన్ని ప్రతిపాదిస్తుంది. అదేమిటంటే జీవితానికి సంబంధించిన సహజమైన, స్వాభావికమైన ఏ పద్ధతులైతే ఉన్నాయో వాటిని యథాతథంగా ఉంచాలి. ఇంకా స్వాభావిక పద్ధతిలో ఎక్కడి నుండైతే తిరుగుబాటు మొదలయిందో, అక్కడి నుంచే దీన్ని తిరిగి స్వాభావిక పద్ధతిపై మళ్ళించాలి. ఇస్లాంలోని అన్ని సంస్కరణలు దేనిమీదయితే ఆధారపడి ఉన్నాయో, దానిలోని రెండవ అతి ముఖ్యమైన నియమం ఏమిటంటే సంస్కృతి నాగరికతల్లో

బాహ్యంగా కేవలం కొన్ని సూత్రాలను మాత్రమే ప్రతిపాదించి ఊరుకునేది లేదు, దానికి బదులు మనస్తత్వం, నైతికాలను సంస్కరించటానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. తద్వారానే మానవుని హృదయంలో పుట్టుకొచ్చే చెడును ప్రారంభంలోనే, ప్రథమ దశలోనే తుడిచి వేయాలి. ఇస్లామీయ ధార్మిక శాస్త్రాల్లోని అన్ని రంగాల్లో మీకు ప్రస్ఫుటంగా కనబడే మూడవ మౌలిక నియమం ఏమిటంటే అనివార్యమైన పరిస్థితుల్లో మాత్రమే, అత్యంతవసరమైన సన్నివేశాల్లో మాత్రమే ప్రభుత్వం, చట్టం బలప్రయోగం జరగాలి. ఈ మూడు నియమాలను దృష్టిలో ఉంచుకొని మానవుని ఆర్థికరంగంలో షైతాన్ ప్రేరణ వల్ల చోటు చేసుకున్న, లేక చోటు చేసుకొనే అసహజ పద్ధతుల్ని ఇస్లాం నివారించదలుస్తుంది. దీని కోసం అది అత్యధికంగా నైతిక బోధనలతోను, అతి తక్కువ పరిమాణంలో ప్రభుత్వ బలశక్తులతోను చెడుల్ని పారద్రోలటానికి ప్రయత్నిస్తుంది. మానవుడు తన భుక్తిని సంపాదించుకోవటంలో స్వతంత్రుడనే విషయం, మనిషి తన కష్టప్రయాసలతో సంపాదించుకున్న దానిపై అతనికి యాజమాన్యపు హక్కు కలిగి ఉండటం, మానవుల మధ్య వారి యోగ్యతలు సామర్థ్యాలననుసరించి ఉండే నిమ్నోన్నతలు, వీటన్నింటినీ, ప్రకృతి అభీష్టం మేరకు స్వాభావికమైన వాటిని ఇస్లాం అనుమతిస్తుంది. అయితే సహజ హద్దుల్ని అతిక్రమిస్తున్నప్పుడు. దౌర్జన్యాలకు, అన్యాయాలకు కారణభూతం అవుతున్నాయని తోచినప్పుడు, వాటి నుంచి మనిషిని దూరముంచటానికి అది ఆంక్షలు విధిస్తుంది.

మొట్టమొదటగా ధనసముపార్జనను తీసుకుందాం. దేవుని భూమిపై వ్యాపించి ఉన్న జీవిత వనరుల నుంచి తన యోగ్యత, శక్తి సామర్థ్యాలను అనుసరించి స్వయంగా తన జీవన భృతిని సముపార్జించుకొనే మానవుని హక్కును ఇస్లాం అంగీకరిస్తుంది. అయితే తన భుక్తిని సముపార్జించుకొనే సందర్భంలో మనిషికి నైలికాలను చెడగొట్టే, లేక సామాజిక వ్యవస్థలో విచ్ఛిన్నానికి పాల్పడే అధికారమివ్వదు. సంపాదనకు సంబంధించిన మార్గాల్లో



సమ్మతింపబడినది (హలాల్) ఏదో, నిషేదింపబడినది (హరాం) ఏదో తెలుపుతూ ఒక హద్దును ఏర్పాటు చేస్తుంది. నష్టదాయకమైన పద్ధతుల్ని నిషేదిస్తుంది. దీని శాసనంలో సారాయి, ఇతర మత్తు కలిగించే పానీయాలు స్వతహాగా నిషేదితమే కాకుండా, వాటిని తయారు చేయటం, అమ్మటం, కొనటం కలిగి ఉండటం అన్నీ నిషేధితాలే. వ్యభిచారం, నాట్యగానాలు ఇంకా ఇలాంటి ఇతర వనరుల ద్వారా సంపాదించటం కూడా నిషేధించింది. ఒక మనిషికి లాభంచేకూరి, ఇతర అనేక మనుషులకు లేక సమాజానికి నష్టం వాటిల్లే పద్ధతుల ద్వారా సంపాదనను కూడా అది నిషేదితంగానే పరిగణిస్తుంది. లంచం, దొంగతనం, జూదం, సట్టా, లాటరీ, దగా, మోసంతో కూడిన కార్య కలాపాలు, నిత్యావసర వస్తువుల బ్లాక్‌మార్కెటింగ్, వస్తువుల ధరలు పెరగాలనే దృష్టితో గొదాముల్లో, గిడ్డంగుల్లో రహస్యంగా నిలువ ఉంచటం, ఇతరులు అందుకోలేని విధంగా జీవిత వనరులపై ఒకరి లేక కొందరి గుత్తాధిపత్యం ఇలాంటి పద్ధతులన్నింటినీ ఇస్లాం నిషేధిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో, ఇతర లావాదేవీల్లో వివాదం (Litigation) సృష్టించే పద్ధతుల్ని, లేక నిర్దిష్టంగా ఇరుపక్షాల మధ్య హక్కుల నిర్ణయం జరగని అన్ని సన్నివేశాల్ని, వేలెత్తి చూపుతూ, నిర్దిష్టపరుస్తూ నిషేధించింది. నేడు ఏ పద్ధతుల ద్వారానైతే కొందరు కోటీశ్వరులవుతున్నారో, అందులోని అత్యధిక పద్ధతులపై ఇస్లాం కఠినమైన ఆంక్షలు విధించి ఉన్నదనే విషయం ఇస్లామీయ వాణిజ్య చట్టాల్ని వివరంగా అధ్యయనం చేస్తే మీకే తెలుస్తుంది. ఏ పద్ధతుల ద్వారానైతే ఆర్థిక సంపాదనకు అది అనుమతినిస్తుందో, వాటినే కనుక సక్రమంగా పాటిస్తే, మనిషి అంతులేని ధనరాసుల్ని కూడబెట్టటం దాదాపు అసంభవమే అవుతుంది.

ఇక ఈ విధంగా సమ్మతింపబడిన మార్గాల నుంచి సంపాదించిన ఆస్తిపై, ఆ మనిషి యజమాన్యపు హక్కునైతే ఇస్లాం అంగీకరిస్తుంది. అయితే దాని వినియోగంలో మాత్రం అతన్ని సర్వస్వతంత్రునిగా విడిచిపెట్టదు. ఆ వినియోగంలో కూడా అనేక రకాలుగా ప్రతిబంధకాలను ఏర్పరుస్తుంది. ఈ

విధంగా సంపాదించిన ధనాన్ని వాడుకొవటానికి మూడు పద్ధతులున్నాయి. దీన్ని ఖర్చుపెట్టేయాలి, లేక లాభంతెచ్చిపెట్టే పనుల్లో వినియోగించాలి. లేదా పొదుపు చేసి ఉంచాలి. ఈ మూడు పద్ధతుల్లో ఒక్కొక్క పద్దతిపై ఇస్లాం ఏ విధంగా ఆంక్షలు విధిస్తుందో, దాన్ని క్లుప్తంగా వివరిస్తాను.

నైతికాలను నష్టపరిచే, లేక సమాజాన్ని నష్టపరిచే అన్ని పద్ధతుల్లోనూ ఈ సంపాదనను ఖర్చు పెట్టటం నిషేధించబడింది. ఈ సంపాదనతో మీరు జూదం ఆడలేరు, దీనితో సారా తాగలేరు. వ్యభిచారం చేయలేరు. నాట్య గానాల్లో, అశ్లీల కార్యాల్లో, భోగలాల సత్వాల్లో ఈ ధనాన్ని మీరు వినియోగించ లేరు. మీరు పట్టు వస్త్రాల్ని తొడగలేరు. బంగారం, వజ్రవైఢూర్యాలు, నగలను తొడగలేరు. బొమ్మలతో, చిత్రాలతో మీ ఇంటి గొడల్ని పేంటింగ్ చేయించలేరు. క్లుప్తంగా చెప్పాలంటే మానవుని ఇంద్రియలోలత్వానికి దోహదపడే పనుల్లో ఖర్చు అయ్యే అత్యధిక భాగాన్ని, ఇస్లాం నిషేధించింది. మనిషి ఒక మధ్యస్థ రకానికి చెందిన అనుమతిస్తుంది. ఆ తరువాత కూడా ఇంకేమైన మిగిలి ఉంటే దాన్ని సత్కార్యాల్లో, సర్వసామాన్యులకు లాభంకలిగించే పనుల్లో జీవితరంగంలో కష్టపడినప్పటికీ తమకు సరిపడ భుక్తిని పొందలేని వారికి సహాయపడటం లోను ఈ మిగులు సంపాదనను వినియోగించాలి. మనిషి తానేదైతే సంపాదిం చాడో, దాన్ని తన సముచిత, ఆమోదిత అవసరాలకు ఖర్చు చేయాలని, ఇంకా మిగిలింది తమ అవసరాలు తీర్చుకోవటానికి ఇతరులను ఇవ్వాలనేది ఇస్లాం దృష్టిలో అత్యంత ప్రశంసించదగిన పద్ధతి. ఈ గుణాన్ని, ఇస్లాం మహోన్నత నైతిక ప్రమాణంగా గుర్తించింది. దీన్ని ఒక ఆదర్శంగా ఎంత బలంగా ప్రతి పాదించిందంటే, ఎప్పుడైనా, ఎక్కడైనా ఇస్లాం నైతిక ప్రభావాలతో గాఢంగా ప్రభావితమయిన సమాజం ఏర్పడినప్పుడు అక్కడి సామూహిక జీవితంలో సంపాదించి, ఖర్చుచేసే వారు అత్యంత గౌరవోన్నతులతో చూడబడతారు. ఇక సంపాదించిన ధనాన్ని ఖర్చుపెట్టకుండా దాచి ఉంచే ప్రయత్నంచేసే వారిని, లేక సంపాదించిన దానిలోని మిగులు ధనాన్ని తిరిగి సంపాదించే కార్య



క్రమాల్లో వినియోగించే వారు అట్టి సమాజంలో హీనదృష్టితో చూడబడతారు. అయితే అసామాన్య ధనపిపాస, పిసినారితనంవంటి రుగ్మతలు కలిగిన కొందరు వ్యక్తుల్ని కేవలం నైతిక బోధనలు, సమాజప్రభావం, ఒత్తిడ్ ద్వారా మాత్రమే సంపూర్ణంగా సంస్కరించటం లేక ఆ రుగ్మతల్ని దూరపర్చటం సాధ్యం కాకపోవచ్చు. తమ అవసరాల కంటే ఎక్కువ సంపాదించిన ధనాన్ని, తిరిగి ధనాన్ని రాబట్టుకొనే మార్గాల్లో వినియోగిస్తారేమోననే దృష్టితోను, ఇట్టి మిగులు ధనాన్ని వినియోగించటంలో కొన్ని ఆటంకాలను, ప్రతిబంధకాలను ఇస్లాం ప్రతిపాదించింది. తమ అవసరాలకు మించి ఈ విధంగా మిగిలి ఉన్నధనాన్ని, వడ్డీ వ్యాపారంలో వినియోగించటాన్ని ఇస్లాం కఠినంగా నిషేధించింది. తమ అవసరాలను తీర్చుకోవటానిగానీ లేక ఆ ధనం ఆర్థిక సముపార్జన కొరకుగాని ఎవరైనా అప్పుతీసుకోకున్నట్లయితే, మీరు కేవలం అప్పిచ్చిన అసలు ధనాన్ని మాత్రమే తిరిగి తీసుకోవటానికి అర్హులు. ఈ విధంగా ఇస్లాం ప్రారంభంలోనే క్రూరమైన పెట్టుబడే వ్యవస్థ వడ్డీని విరిచేస్తుంది. పెట్టుబడిదారులు ప్రధాన ఆయుధం ద్వారానైతే తన చుట్టుప్రక్కల వ్యాపించి ఉన్న ఆర్థిక సంపదను, తనవైపులాక్కుంటూ పోతాడో, దాన్నే ప్రప్రథమంగా ఇస్లాం పనికి రాకుండా చేసేస్తుంది. ఇక మిగులు ధనాన్ని మనిషి తన స్వంత వ్యాపారం, వాణిజ్యంలో లేక పరిశ్రమలు స్థాపించటంలో వినియోగించిన, లేక లాభనష్టాల ప్రాతిపదికపై ఇతరులతో పొత్తుగూడి పెట్టుబడిని సమకూరించే విధానాన్ని ఇస్లాం అనుమ తిస్తుంది. అయితే ఈ విధానం వల్ల అవసరాలను మించి ప్రోగైన ధనాన్ని, వినియోగంలోకి తేవటానికి, ఇతర సంస్కరణ పద్ధతుల్ని అవలంబిస్తుంది.

అవసరాలకు మించి ధనాన్ని ప్రోగుచేయటాన్ని ఇస్లాం నిషేధించిందని ఇంతకు ముందే తెలిపాము. మీ దగ్గరున్న ధనాన్ని మీ అవసరాలు తీర్చు కోవటానికి కొనుగోలులోనైనా వినియోగించండి లేదా తమ అవసరాలు తీర్చు కోవటానికి కొనుగోలులో వినియోగించటానికి ఆగత్యపరులకైనా ఇవ్వండి, ఈ విధంగా ధనం అంతాకూడా తిరిగి వినియోగంలో వస్తునే ఉండాలి. ఒకవేళ

మీరు అలా చేయలేని పక్షంలో, లేదా ధనాన్ని కూడబెట్టామనే కోరికనే ఉంటే, మీ ఈ మిగులు ధనం నుంచి చట్టపరంగా సంవత్సరానికి రెండున్నర శాతం తీసేసుకొని, ఆగత్యపరులకు, ఆర్థిక వ్యవహారాల్లో పాలుపంచుకోలేని లేదా పాలుపంచుకున్న సరిపడ భుక్తిని పొందలేని వారి అవసరాలు తీర్చటానికి వినియోగింపబడుతుంది. దీన్నే ఇస్లామీయ పరిభాషలో "జకాత్" అంటారు. దీని కోసం ఇస్లాం రూపొందించిన వ్యవస్థ ఏమిటంటే ఈ విధంగా మిగులు ధనంపై రెండున్నర శాతం చొప్పున తీసిన దాన్ని సమాజ సామూహిక ధనాగారంలో జమచేయాలి. ఇంకా ఈ ధనాగారం, ఆగత్యపరుల అవసరాలు తీర్చే బాధ్యత వహించాలి. నిజం చెప్పాలంటే సమాజం కోసం ఇన్సూరెన్స్ మహోన్నత రూపం ఇది. అంతేకాక సామూహిక సహాయం, చేయూత నిచ్చేవ్యవస్థ లేక పోవటం వల్ల ఏర్పడే సర్వ రుగ్మతల్ని ఇది నివారిస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక వ్యక్తి ధనం జమచేయటానికి ధనాన్ని కూడబెట్ట టానికి, కూడబెట్టిన ధనాన్ని, తిరిగి ధనం సంపాదించే కార్యక్రమాల్లో నిమగ్నం చేయటానికి వివశను చేసే అతి ముఖ్యమైన అంశం ఏమిటో తెలుసా? ఏ కారణం చేత అతను లైఫ్ ఇన్సూరెన్స్‌లాంటి పద్ధతుల్ని అవలంబించటానికి వివశుడవుతాడో తెలుసా? ఈ వ్యవస్థలో ప్రతి మనిషి జీవితం, తన సాధనా సంపత్తిపైనే. అంతేగాక తను కూడబెట్టిన, ధనంపైనే ఆధారపడి ఉంటుంది. వృద్ధుడైయాడు, ఏదైనా సంపాదించి కూడబెట్టుకొని ఉండక పోతే ఆకలితో చావవలసిందే. భార్యాపిల్లల కోసం ఏదైన ఆస్తి విడువకుండా చనిపోతే, వారు దిక్కులేని వారై పోతారు, వారికి బిచ్చం దొరకటం కూడా కష్టతరమైపోతుంది. వ్యాధిసోకినపుడు సంపాదించిందేమి లేకపోతే, వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితి. ఇల్లు తగలబడి పోయింది, వ్యాపారంలో దివాలా తీశాడు, లేక ఇంకేదైనా ప్రకృతి వైపరీత్యానికి గురి అయ్యాడనుకోండి, ఏలాంటి సహాయం అందే అవకాశం లేదు. ఈ విధంగానే పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికుల్ని, కష్టజీవుల్ని, పెట్టుబడిదారులకు బానిసలుగా బతకటానికి, వారు విధించిన



షరతులకు లోబడే పనిచేయటానికి వివశుల్ని చేసే విషయం ఏమిటి? అతని కష్టానికి ప్రతిఫలంగా పెట్టుబడిదారుడు ఏ ప్రతిఫలమైతే ఇస్తాడో, దాన్ని కూడా స్వీకరించకపోతే కూడు, గుడ్డ లేక మలమలమాడి చస్తాడు. పెట్టుబడిదారుడు ఇచ్చే బిచ్చాన్ని కూడా అతను నిరాకరిస్తే, పస్తులుండటం తప్ప అతనింకేమి చేయలేడు. పెట్టుబడిదారీ వ్యవస్థ కారణంగా ఈ విషమ పరిస్థితి ప్రపంచ మంతటిలో వ్యాపించిపోయింది. ఒకవైపు కోట్లాది ఆగత్యపరులున్నారు. వేరొకవైపు భూమిపై పండిన లక్షలాది టన్నుల పంట, పరిశ్రమల నుండి బయటికొచ్చిన, నిత్యావసర వస్తువులు గుట్టలు గుట్టలుగా పెరిపోయాయి. కాని వీరికి కొనే స్థోమతలేదు. ఈ పరిస్థితి ఎంత క్రూరంగా ఉందంటే లక్షలాది టన్నుల ఆహారపదార్థాలు సముద్రం పాలవుతున్నాయే తప్ప, ఆకలిగొన్న మానవుల నోటివరకు చేరటం లేదు. దీనికి కారణం ఏమిటంటారు? ఆగత్య పరులకు, బీదవారి వరకు ఈ జీవితాసర వస్తువులు చేరే వ్యవస్థ లేక పోవటమే వారితో కొనుగొలు చేసే స్థోమత లేక పోవటమే. అందుకని ముందుగా వారిలో కొనుగోలు శక్తిని పెంపొందించాలి. వీరంతా కూడా తమ అవసరాలకు సరిపడ వస్తువులు కొనుగోలు చేసే శక్తినే గనుక పుంజుకుంటే, పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయం క్లుప్తంగా చెప్పాలంటే ప్రతి మానవ కళాపరిశ్రమలు మూడు పూవులు ఆరుకాయలుగా దినాదినాభివృద్ధి చెందుతాయి. ఇస్లాం ప్రతిపాదించే జకాత్, సామూహిక సామాజిక ధనాగారం (బైతుల్ మాల్) ఈ రుగ్మతల్ని, ఈ బలహీనతల్ని, దూరంచేస్తుంది. మీకు సహాయకారిగా, చేదోడువాదోడుగా బైతుల్ మాల్ మీ వెంట ఉంటుంది. రేపటి గురించి మీరు ఆలోచించే అవస రమే లేదు. మీరు ఆగత్యపరులయ్యారనుకోండి, బైతుల్‌మాల్ కెళ్ళండి, మీ హక్కును తెచ్చుకోండి అని చెప్పే వ్యవస్థ ఉన్నప్పుడు ఇక బ్యాంక్ డిపాజిట్లు ఇన్సూరెన్స్‌ల అవసరమేమిటి? మీరు గతించినా కూడా భార్యాపిల్లల గురించి ఏలాంటి చింతా లేదు. మీ తరువాత ఈ సామూహిక ధనాగారం, వారి పోషణ, ఇంకా ఇతర ఖర్చుల బాధ్యతలు వహిస్తుంది. వృద్ధాప్యం వచ్చినా వ్యాధిగ్రస్తు

లయినా, ప్రకృతివైపరీత్యాలకు గురిఅయిన సమయాల్లో చిరకాల నేస్తం అయిన ఈ బైతుల్‌మాల్‌ను ఆశ్రయించవచ్చు. తన షరతులపైనే పనిచేయాలని పెట్టుబడిదారుడు మిమ్మల్ని వివశుల్ని చేయలేదు.బైతుల్‌మాల్ కారణంగా మీరు కూడు గుడ్డకు అలమటించనవసరం లేదు. అంతేకాక సమాజంలోని ఇలాంటి ఆగత్యపరులకు, లేక ధనార్జన చేయలేని, లేక తక్కువ సంపాదించగలిగిన వారందరికీ, వారి అవసరాలకు సరిపడ వస్తువుల్ని కొనుగోలు చేయటానికి ఈ బైతుల్ మాల్ సదుపాయం కల్గిస్తుంది. ఈ విధంగా వస్తువుల ఉత్పత్తి, వాటి వినియోగంలో క్రమం తప్పని సంతులనం ఏర్పడుతుంది. ఈ విధంగా మీరు దివాలాతీసే పరిస్థితి దాన్ని మీరు ఇతరులపైరుద్దే పరిస్థితి ఏర్పడే అవకాశాలే లేకుండాపోతాయి.

జకాత్ వ్యవస్థనే కాకుండా, ధన వికేంద్రీకరణ కోసం ఇస్లాం అవలం బించే ఇంకొక పద్ధతి దాని వారసత్వ చట్టం. ధనాన్ని కూడబెట్టిన ఒక వ్యక్తి మరణించిన తరువాత కూడా ఆ ధనం అలాగే కేంద్రీకృతమై ఉండాలనే దృక్పథం ఇతర చట్టాలు కలిగి ఉన్నట్లు గోచరిస్తుంది. కాని ఇస్లాం ఈ వ్యవహా రానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది. ఏ వ్యక్తి అయితే తన జీవితంలో ధనాన్ని ప్రోగుచేస్తూ ఒకే చోట వికేంద్రీకరించి ఉంచాడో, అతని మరణా నంతరం ఆ ధనం వికేంద్రీకరించబడాలని, నలువైపులా వ్యాపింపజేయాలనేది ఇస్లాం దృక్పథం. దీని కోసం అది అపురూపమైన ఇస్లామీయ వారసత్వ చట్టాన్ని ప్రతి పాదిస్తుంది. ఈ వారసత్వ చట్టాన్ని అనుసరించి కొడుకులు, కుమార్తెలు, తల్లి, తండ్రి, భార్య, సోదరసోదరీమణులందరూ మృతునికి వారసులుగా పరిగణింప బడతారు. విచ్ఛిన్న సందర్భాలు, సన్నివేశాలననుసరించి ఒక నియమం ప్రకారం వీరందరిలో ఆ ఆస్తి పంపకం జరిగి తీరాలి. ఒకవేళ సమీప బంధువు లెవరూ లేకపోతే, దూరపు బంధువులనైనా వెదికి, ఈ ఆస్తిని వారిలో వ్యాపింప జేయటం జరుగుతుంది. దూరపు బంధువులు కూడా ఎవరూ లేక పోయి నప్పుడు ఎవరినో పెంపకం తీసుకొనే హక్కు ఎవరికీ లేదు. ఇటువంటి



సందర్భం ఏర్పడినప్పుడు, మృతుని ఆస్తికి, ధనానికి మొత్తం సమాజం వారసు లుగా పరిగణింపబడతారు. మృతుని ద్వారా ప్రోగుచేయబడిన ధనం, సామాజిక ధనాగారం (బైతుల్ మాల్)లో జమచేయటం జరుగుతుంది. ఈ విధంగా ఎవరయినా ఓ వ్యక్తి కోట్ల ధనాన్ని ప్రోగుచేసినా కూడా, అతని మరణానంతరం రెండు మూడు తరాల్లోనే ఆ ధనమంతా కూడా చిన్న చిన్న భాగాల్లో విభజించ బడి వ్యాపించిపోతుంది. ఈ విధంగా ఎంతధనం ప్రోగైనా కూడా, అది తిరిగి విభజించబడి, వికేంద్రీకరింపబడుతూనే ఉంటుంది.

పైన క్లుప్తంగా వివరించిన ఈ ఆర్థిక వ్యవస్థ గురించి మీరే ఆలోచిం చండి. షైతాన్ ప్రతిపాదించిన దుష్ట బోధనల వల్ల వ్యక్తిగత ఆస్తి ద్వారా సంక్రమించే సర్వరుగ్మతల్ని ఇది దూరం చేయటం లేదా? ఇలాంటి సక్రమమైన, సహజమైన పద్ధతిని విడనాడి మనం సోషలిస్టు, ఫాసిస్టు, నేషనల్ సోషలిజం లాంటి కృత్రిమ పద్ధతుల్ని అవలంబించటందేనికి? ఒక చెడును పారదోలటం కాదు, దానికి బదులు ఇంకొక చెడును రుద్దే ఈ వ్యవస్థల అవసరం ఏమిటి? మేమిక్కడ ఇస్లాం ప్రతిపాదించే సంపూర్ణ ఆర్థిక వ్యవస్థను ఇంకా వివరించనే లేదు. భూవ్యవహారాలు, వాణిజ్య కలహాల (Trade Dispute) కు సంబంధిం చిన పరిష్కారాలు, కళల పరిశ్రమల స్థాపన కోసం పెట్టుబడిని సమకూర్చు కోవటానికి ఇస్లాం సూచించే అవకాశాలను, ఇంకా ఇతరత్రా విషయాలను ఈ చిరువ్యాసంలో వివరించటం సాధ్యంకాదు. కానీ వీటన్నింటికి పరిపూర్ణ అవకాశాలున్నాయి. అంతేకాక ఎగుమతి, దిగుమతులపై, విధించే సుంకాన్ని, దేశంలోనే అంతరంగికంగా వ్యాపార, వాణిజ్య సరకుల రవాణాపై విధించే సుంకాల్ని తొలగించేసి, స్వతంత్రంగా, నిరాటంకంగా నిత్యావసర వస్తువుల రవాణాను అది ఏ విధంగా సులభతరం చేస్తుందో, మేము వివరించనే లేదు. దేశ పరిపాలనా వ్యవస్థపై, సివిల్ సర్వీసెస్‌లపై, సైన్యాలపై వెచ్చించే ఖర్చును సాధమైనంత వరకు తగ్గించటం, న్యాయస్థానాల్లో వసూలు చేయబడే స్టాంప్ డ్యూటీని పూర్తిగా తొలగించి, సమాజంపైపడుతున్న మహాగొప్ప ఆర్థిక భారాన్ని

ఇస్లాం ఎలా తొలగించి వేస్తుందో, మేము వివరించనే లేదు. టాక్సు రూపంలో వసూలవుతున్న అత్యధిక ధనాన్ని పరిపాలనా రంగంపై ఖర్చుపెట్ట టానికి బదులు సమాజ శ్రేయస్సు, వికాసం కోసం ఎలా ఖర్చు చేయవచ్చనే అంశాలను అది ఏ విధంగా బోధిస్తుందో వివరించనేలేదు. వీటన్నింటిని తెలుసుకుంటే ఇస్లాం ప్రతిపాదించే ఆర్థిక వ్యవస్థ మానవ సమాజానికి ఎంతటి మహోన్నత వరమనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించగలుగుతారు. మనో మస్తిష్కాల్లో నాటుకుపోయిన సంకుచిత, పక్షపాత ధోరణులను విడనాడి, నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా, పరిశోధనాత్మక దృష్టితో ఈ వ్యవస్థనే గనుక అధ్యయనం చేస్తే, మానవుని ఆర్థిక సాఫల్యానికి ఇంతకన్నామేలైన, సహజమైన మరియు సముచితమైన వ్యవస్థ వేరొకటి లేదని ప్రతి న్యాయప్రియుడు అంగీకరించ కుండా ఉండలేడు. అయితే ఇక్కడో సంశయాన్ని దూరం చేయాల్సి ఉంది. ఇస్లాం ప్రతిపాదించే విశ్వాసపరమైన, నైతికపరమైన, సామాజికపరమైన వ్యవస్థల నుండి, కేవలం ఈ ఒక్క ఆర్థిక వ్యవస్థను విడదీసి, దాన్ని విజయ వంతంగా నడపగలమని ఎవరైనా భావిస్తే అది గొప్ప పొరపాటవు తుంది. ఇస్లాంలోని రాజకీయ, న్యాయపరమైన, చట్టపరమైన, సాంస్కృతిక సామాజిక వ్యవస్థలతో ఈ ఆర్థిక వ్యవస్థకు అవినాభావ సంబంధముంది. పై అన్ని వ్యవస్థలతో ఇది పెనవేసుకొని ఉంటుంది. ఇంకా పై అన్ని వ్యవస్థల పునాది ఇస్లాం నైతిక వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. ఆ నైతిక వ్యవస్థ కూడా తనంతటతానే, లేక స్వతంత్రంగా, స్వతహాగా ఉనికిలోకి రాలేదు. దీని నిర్మాణంలో కొన్ని అనివార్య అంశాలు ఇమిడి ఉన్నాయి. సర్వాంతర్యామి, సర్వశక్తి సంపన్నుడు, అయిన ఒక దైవాన్ని విశ్వసించి, ఆయన ముందు మనం జవాబుదారులమనే భావన, మనిషి మనోమస్తిష్కాల్లో నాటుకుపోవాల్సి ఉంటుంది. అంతేకాదు, మరణానంతరం కూడా ఒక జీవితం ఉందని, పరలోకంలో దైవన్యాయస్థానం ముందు తమ జీవితానికి సంబంధించిన సర్వ కార్యకలాపాల పరిశీలన జరుగుతుందని, ఈ పరిశీలన ఆధారంగానే



బహుమానమో లేక శిక్ష అనుభవించక తప్పదనే ప్రగాఢ విశ్వాసం కలిగి ఉండటం కూడా అనివార్యమే. దైవం తరపున మహనీయ ముహమ్మద్ (స) ఆర్థిక రంగంతో సహా ఏ నైతిక నియమం, చట్టం మీ వరకు చేరవేశారో, అది ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా దైవాదేశసారంగానే ఉన్నదని మీరు విశ్వసించ వలసి ఉంటుంది. ఒక వేళ మీరు ఈ విశ్వాసాన్ని, ఈ నైతిక వ్యవస్థను, సంపూర్ణమైన ఈ జీవిత వ్యవస్థను ఉన్నదున్నట్లు స్వీకరించకుండా, కేవలం దాని ఆర్థిక వ్యవస్థను మాత్రమే విడదీసి, దాని ద్వారా మాత్రమే లాభపడదామను కుంటే, అది తన సహజస్ఫూర్తితో నడవటం సాధ్యంకాదు. అంతేకాక దాని సంపూర్ణ శ్రేయోలాభాలతో కూడా మీరు ప్రయోజనం పొందలేరు.